
నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
సోమవారం 03, మార్చి 2025 16 పేజీలు





## నిబంధనల మేరకు బియ్యం ఎగుమతి చేయాలి: జిల్లా కలెక్టర్

8వ పేజీలో..

# ఎమ్మెల్సీ కౌంటింగ్‌కు.. సర్వం సిద్ధం




### ఉదయం 8 గంటలకు లెక్కింపు ప్రారంభం

- కౌంటింగ్‌కు 25 టేబుళ్లు ఏర్పాటు
- ఒక్కొక్క టేబుల్ పై 1000 ఓట్ల లెక్కింపు
- రెండో ప్రాధాన్యత ఓట్లతో ఎలిమినేషన్ ప్రారంభం
- కౌంటింగ్ వద్ద భారీ బందోబస్తు
- గెలుపుపై ఎవరి ధీమా వారిదే
- కౌంటింగ్ కేంద్రంలోకి సెల్ ఫోన్లు నిషేధం

నల్లగొండ ఖమ్మం వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్ నేడు నల్లగొండలో ప్రారంభం కానుంది. ఈ మేరకు అధికారులు ఏర్పాట్లు సిద్ధం చేశారు. ఫిబ్రవరి 27న పోలింగ్ జరిగిన సంగతి తెలిసిందే. నేడు ఉదయం ఎనిమిది గంటలకు కౌంటింగ్ ప్రారంభించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఉదయం 7 గంటలకు స్ట్రాంగ్ రూమును తెరవనున్నారు. అభ్యర్థులు, వారి తరపున వచ్చే కౌంటింగ్ ఏజెంట్లు అబ్జర్వర్లు సమక్షంలో స్ట్రాంగ్ రూమును ఓపెన్ చేస్తారు. మొదటి రౌండులో 25 పోలింగ్ స్టేషనులకు సంబంధించి బాక్సులు ఓపెన్ చేస్తారు. అందులో 25 ఓట్ల చొప్పున బండిల్స్ కట్టి డ్రమ్ములో వేస్తారు. అనంతరం మరో స్ట్రాంగ్ రూమ్ నుండి మరో 25 పోలింగ్ బూత్లకు సంబంధించి బ్యాలెట్ బాక్స్ లను తెస్తారు. 8సార్లు 12 జిల్లాల్లోని 200 పోలింగ్ కేంద్రాలకు సంబంధించి బ్యాలెట్ బాక్స్ లో తెచ్చి బండిల్స్ కడతారు.

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

2 లో..

# కదిలిస్తే.. దీన గాధలు

### పరిష్కారానికి నోచుకోని ప్రజావాణి సమస్యలు

- కన్నీటి వెతలు
- జిల్లా కలెక్టర్ ఆదేశాలు బేఖాతర్
- సామాన్య ప్రజలకు తప్పని తిప్పలు

**భువనగిరి, ప్రభాతవార్త :** జిల్లా కలెక్టర్ ప్రతిష్టాత్మకంగా జిల్లా కేంద్రంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే ప్రజాసమస్యలను పరిష్కరించాల్సిన క్షేత్రస్థాయి అధికారులు పరిష్కార మార్గం చూపకుండా చేతులు దులుపుకుంటున్నారు. గత 8 నెలలుగా జిల్లా కేంద్రంలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో సామాన్య పల్లె ప్రజానీకం లిఖితపూర్వకంగా తమ సమస్యలను క్షేత్రస్థాయిలోని అధికార యంత్రాంగం పరిష్కార మార్గం చూపడం లేదంటూ కన్నీళ్ళ పర్యంతం నడుమ జిల్లా కలెక్టర్‌కు లిఖితపూర్వకంగా తమ గోడు వెల్లబోసుకుంటున్న పరిష్కార మార్గం బాధితులకు లభించడం లేదు.




జూన్ 10,2024 నుంచి ఫిబ్రవరి 23, 2025 వరకు 451 ప్రజావాణిలో దరఖాస్తులు అందగా... అందులో 243 ధరఖాస్తులకు బదులు సమాధానం ఇవ్వడం జరిగిందని మరో 208 దరఖాస్తులను పరిశీలించాల్సి ఉందని అధికారుల గణాంకాలు వెల్లడిస్తున్నాయి. ఇదిలా ఉండగా... ప్రతి సోమవారం జిల్లా కేంద్రంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో

2 లో..

## పంతంగి టోల్‌గేట్ వద్ద 102 కిలోల గంజాయి పట్టివేత



# ఘోర ప్రమాదం



2 లో..

### ఇద్దరు యువకులు దుర్మరణం

#### మరో ఇద్దరికి తీవ్రగాయాలు

**చిట్యాల రూరల్, మార్చ్ 02, ప్రభాతవార్త**

కంటైనర్ లారీ డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగా ఇద్దరు మృతి చెందారు. మృత్యువులా వెనుక నుంచి దూసుకువచ్చిన కంటైనర్ రెండు కుటుంబాలను వీధిన పడేసింది. వివరాల్లోకి వెళితే... నల్గొండ జిల్లా చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామ స్టేజీ వద్ద జాతీయ రహదారిపై ఆదివారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు మృతి చెందగా.. మరో ఇద్దరు వ్యక్తులకు

# ఎమ్మెల్సీ కౌంటింగ్‌కు సర్వం సిద్ధం

(మొదటి పేజీ తరువాయి..)

సదరు ప్రక్రియ పూర్తికావడానికి గంట సమయం తీసుకుంటుంది. ఎనిమిది గంటలకు కౌంటింగ్ ప్రారంభమవుతుంది. 12 జిల్లాల్లో 25,797 ఓట్లు నమోదు అయ్యాయి. ఫిబ్రవరి 27న జరిగిన పోలింగ్లో 24,139 ఓట్లు పోలయ్యాయి. పోలైన ఓట్లను బండిల్స్ గా కట్టి 25 టేబుల్స్ పై లెక్కించనున్నారు. ఒక్కొక్క టేబుల్ కు ఒక సూపర్వైజర్ ఇద్దరు కౌంటింగ్ అసిస్టెంట్స్ ఒక మైక్రో అబ్జర్వర్ ఉంటారు. 30 మంది కౌంటింగ్ సూపర్వైజర్లు 60 మంది కౌంటింగ్ అసిస్టెంట్స్ 30 మంది మైక్రో అబ్జర్వర్లను నియమించారు. మరో 250 మంది సిబ్బందిని స్ట్రాంగ్ రూముల నుండి బ్యాలెట్ బాక్సులు తీసుకొచ్చేందుకు కౌంటింగ్ సందర్భంగా పలు పనులకు ఉపయోగించేందుకు నియమించారు. 530 పోలీస్ అధికారులు సిబ్బందితో కౌంటింగ్ కేంద్రం వద్ద భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్ల నడుమ కౌంటింగ్ జరగనుంది. కౌంటింగ్ కేంద్రం వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుంది. సెల్ఫోన్లను కౌంటింగ్ కేంద్రంలోకి అనుమతించరు. నిషేధిత వస్తువులైన అగ్గిపెట్టెలు లైటరు ఇంకు బాటిల్స్ లిక్విడ్ వాటర్ బాటిల్ పేలుడుకు కారణమయ్యే ఎలాంటి వస్తువులను లెక్కింపు కేంద్రంలోకి అనుమతించమని పోలీసు అధికారులు స్పష్టం చేశారు. మొదటి రౌండ్లో పోలైన ఓట్లలో ఎవరికైతే సగానికి మించి ఒక్క ఓటు ఎక్కువగా వస్తుందో సదర్ అభ్యర్థిని మొదటి ప్రాధాన్యత ఓటుతో గెలిచినట్లుగా ఎన్నికల అధికారులు ప్రకటిస్తారు. మొదటి ప్రాధాన్యత ఓటుతో గెలుపు కోట రాకపోతే రెండో ప్రాధాన్యత ఓట్లను లెక్కిస్తారు. పోలింగ్లో 24,139 ఓట్లు పోల్ అయ్యాయి. ఈ ఓట్లలో సగానికి మించి 12,070 ఓట్లు పొందిన అభ్యర్థి ఎమ్మెల్సీగా గెలుపొందుతారు. లేనిపక్షంలో రెండో ప్రాధాన్యత ఓట్లను లెక్కిస్తారు. 19 మంది అభ్యర్థులు పోటీ చేసిన సంగతి తెలిసిందే. మొదటి ప్రాధాన్యత ఓటుతో గెలుపు కోట రాకపోతే రెండో ప్రాధాన్యత ఓట్లను లెక్కిస్తారు. రెండో ప్రాధాన్యత ఓట్లతో ఎలిమినేషన్ ప్రక్రియ ప్రారంభమవుతుంది. 19 మంది అభ్యర్థులలో ఏ అభ్యర్థికి అతి తక్కువ ఓట్లు వస్తాయో సదర్ అభ్యర్థిని ఎలిమినేషన్ చేసి ఆయనకు వచ్చిన ఓట్లలో రెండో ప్రాధాన్యత ఓట్లు ఏ ఏ అభ్యర్థులకు వేశారు వాటిని ఆయా అభ్యర్థులకు కలుపుతారు. అయినప్పటికీ గెలుపుకోట రాకపోతే ఆ తర్వాత తక్కువ ఓట్లు వచ్చిన అభ్యర్థిని ఎలిమినేషన్ చేసి ఆయనకు వచ్చిన మొదటి ప్రాధాన్యత ఓట్లలో రెండో ప్రాధాన్యత ఓట్లు ఎవరెవరికి వేశారు ఆయా అభ్యర్థులకు ఓట్లను కలుపుతారు. అప్పటికి గెలుపు కూడా రాకపోతే తక్కువ ఓట్లు వచ్చిన వారిని ఎలిమినేషన్ చేస్తూ వస్తారు. ఎలిమినేషన్ చేస్తూ వస్తున్న క్రమంలో ఎవరైతే ఎలిమినేట్ కాకుండా చివరి వరకు ఉంటారు సదరు అభ్యర్థిని విజేతగా ఎన్నికల అధికారులు ప్రకటిస్తారు. మొదటి ప్రాధాన్యత ఓట్లతో గెలిస్తే ఫలితము తొందరగానే వెలువబడుతుంది. రెండో ప్రాధాన్యత ఓట్లు లెక్కిస్తే మాత్రం ఫలితము ఆలస్యం అవుతుంది. చల్లని ఓట్లు ఉంటే ఏజెంట్లకు చూపించి పక్కన పెడతారు. మొదటి రౌండ్ కౌంటింగ్ మధ్యాహ్నం మూడు గంటల వరకు పూర్తయ్యే అవకాశం ఉందని భావిస్తున్నారు. ఓట్ల లెక్కింపుకు సహకరించాలని రిటర్నింగ్ అధికారి నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి పోటీలో ఉన్న అభ్యర్థులను కోరారు. కౌంటింగ్ సాధారణ పరిశీలకుల సమక్షంలో జరుగుతుందని తెలిపారు. 19 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నప్పటికీ ప్రధాన అభ్యర్థుల మధ్య పోటీ నెలకొంది. గెలుపుపై ఎవరి ధీమా వారు వ్యక్తం చేస్తున్నారు.

పిఆర్టియు బలపరిచిన పింగిలి శ్రీపాల్ రెడ్డి, యుటిఎఫ్ బలపరిచిన అలుగుబెల్లి నర్సిరెడ్డి, టీచర్స్ జేఏసీ కాంగ్రెస్ మద్దతుతో పోటీ చేసిన హర్షవర్ధన్ రెడ్డి, బిసి వాదంతో బరిలో ఉన్న పూల రవీందర్, టిపియూఎస్ బలపరిచిన బిజెపి అభ్యర్థి పులిసరోత్తం రెడ్డి మధ్య ప్రధాన పోటీ నెలకొందని భావిస్తున్నారు. గెలుపు పై ఎవరి లెక్కలు వారే వేస్తున్నారు. అంచనాలు వేసుకుని తమదే విజయమని భావిస్తున్నారు. మొదటి ప్రాధాన్యత ఓట్లతో గెలుస్తామని పలు ఉపాధ్యాయ సంఘాలు భావిస్తుండగా రెండో ప్రాధాన్యత ఓట్లతో గెలుస్తామని మరికొన్ని సంఘాలు నాయకులు అంటున్నారు.

ఏది ఏమైనప్పటికీ నేడు ఎమ్మెల్సీ కౌంటింగ్ తో అభ్యర్థుల భవితవ్యం తేలనుంది. మొదటి ప్రాధాన్యత ఓట్లతో అయితే నేటి అర్ధరాత్రి వరకు ఫలితము రానుంది. రెండో ప్రాధాన్యత ఓట్ల లెక్కింపు చేయాల్సి వస్తే ఫలితం ఆలస్యం అవుతుంది.

# రంజాన్ ఉపవాస దీక్షలు ప్రారంభం

**ఖమ్మంకల్చరల్, మార్చి 2 ప్రభాతవార్త:**

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో రంజాన్ ఉపవాస దీక్షలు ప్రారంభమయ్యాయి. శనివారం నెలవంక కనిపించడంతో ఆదివారం నుంచి నెల రోజుల పాటు ముస్లింలు ఉపవాస దీక్షలు, ప్రత్యేక ప్రార్ధనలు చేయనున్నారు. రంజాన్ నెల ప్రారంభం కావడంతో మజీద్లను అందంగా అలంకరించారు. నెల రోజుల పాటు ఉపవాస దీక్షలు, ప్రత్యేక ప్రార్ధనలు చేసేందుకు వీలుగా మజీద్లలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. రంజాన్ నెల ప్రారంభం కావడంతో ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా సందడి నెలకొంది. మజీద్లలో ప్రత్యేక ప్రార్ధనలు ప్రారంభమయ్యాయి. నగరంలో రంజాన్ సందడి మొదలైంది. రంజాన్ మాసం పురస్కరించుకొని వ్యాపారులు, ఉద్యోగుల కోసం ప్రభుత్వం ప్రత్యేక మినహాయింపులను ఇచ్చింది. రాత్రి పూట ఎక్కువ సమయం దుకాణాలు తెరిచి ఉంచుకునేలా ప్రభుత్వం అనుమతిచ్చింది. ప్రభుత్వం ముస్లిం ఉద్యోగులు 3 ఒక గంట ముందే ఇంటికి వెళ్లిపోయేలా ఆదేశాలు జారీ చేశారు. రంజాన్ వేడుకలను అధికారికంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తుంది.

# సమాజానికి ఆదర్శప్రాయుడు శ్రీపాదరావు

## జయంతి సందర్భంగా పోలీసుశాఖ నివాళి

**క్రైమ్ ఖమ్మం మార్చి 2 ప్రభాతవార్త**

నక్సల్స్ ప్రభావిత మారుమూల ప్రాంతాల అభివృద్ధి మీద దృష్టి సారించి సమాజానికి ఆదర్శప్రాయుడుగా నిలిచిన దుద్దిళ్ల శ్రీపాదరావు ఆదర్శప్రాయుడని పోలీసు శాఖ ఘనంగా నివాళులర్పించింది, ఖమ్మం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఆదివారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ స్పీకర్ దివంగత శ్రీపాదరావు జయంతి నిర్వహించారు, పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో నిర్వహించిన వేడుకలలో పోలీస్ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు, ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ సామాన్య కుటుంబం నుండి ఎదిగి రాజకీయ నాయకుడు పదవికి ఉన్న తెచ్చిన మహానుభావుడని పేర్కొన్నారు, ప్రజల కష్ట సుఖాలు తెలిసిన మహా మేధావి అని ఉమ్మడి రాష్ట్రంలో చెదరని ముద్ర వేసుకున్నారని కొని ఆడారు, 1999 ఏప్రిల్ 13 మహదేవపూర్ మండలం అన్నారం సమీపంలో అప్పటి పీపుల్స్ నక్సలైట్లుహత్య చేయడం విషాదకర ఘటనని గుర్తు చేసుకున్నారు, ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ లు నరేష్ కుమార్ ,ప్రసాదరావు కుమార్ స్వామి , ఆ రైలు అప్పలనాయుడు, శ్రీశైలం, సురేష్ ,తదితరులు పాల్గొన్నారు

# 9న సుభాష్ చంద్రబోస్ 9వర్ధంతి

**ఖమ్మం మార్చి 2, ప్రభాతవార్త:**

సిపిఐ(ఎంఎల్) ప్రజాపంథా సిద్ధాంతకర్త రాయల సుభాష్ చంద్రబోస్ తొమ్మిదవ వర్ధంతి సభ పోస్టర్లను ఖమ్మం నగరంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ 2 టౌన్ కమిటీ ఆధ్వర్యంలో పోస్టర్స్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా ఖమ్మం డివిజన్ కార్యదర్శి ఝాన్సీ మాట్లాడుతూ ..భారత విప్లవ ఉద్యమంలో 50 సంవత్సరాలు అజ్ఞాత జీవితం గడిపి అనేక ప్రజా ఉద్యమాలను నిర్మించిన ఘనత రాయల సుభాష్ చంద్రబోస్ (రవన్న)కు ఉందన్నారు. గోదావరి లోయ పరివాహక ప్రాంతంలో లక్షలాది ఎకరాల పోడు భూములను గిరిజనులు గిరిజనేతర పేద ప్రజలకు సాధించడంలో రవన్న పాత్ర క్రియాశీలకమైందని వారన్నారు. అలాగే ఏజెన్సీ ప్రాంతంలో కరెంటు, రహదారి , విద్య, వైద్యం అభివృద్ధి చెందాలని అనేక ప్రజా పోరాటాలు నిర్వహించడంలో కామ్రేడ్ రవన్న చూపిన మార్గదర్శకం పార్టీకి అమోఘంగా ఉందని వారన్నారు. ఖమ్మం పట్టణంలో మార్చ్ 9 తారీఖున నిర్వహిస్తున్నామని ఈ వర్ధంతి సభకు ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకులు శోభ, డివిజన్ నాయకులు కే శ్రీనివాస్, వి వెంకటేష్, టూటౌన్ కార్యదర్శి సత్తార్ మియా, నాయకులు లక్ష్మి, జాస్మిన్, శారద, లింగయ్య, జై గురువయ్య, పాల్గొన్నారు.

# కదిలిస్తే ధీన గాధలు...

(మొదటి పేజీ తరువాయి..)

భూ సమస్యలను పరిష్కరించాలంటూ కుప్పలు తెప్పలుగా సంబంధిత అధికారులకు ధరఖాస్తులు వెల్లువెత్తుతున్నా... సమస్యలు మాత్రం పరిష్కారానికి నోచుకోకుండా జిల్లా కలెక్టర్‌కు అందిన ధరఖాస్తులు సంబంధిత అధికారులకు సిఫార్సు చేయడం జరుగుతుందే తప్ప సమస్యలు మాత్రం తీరకపోతుండడంతో సమస్యల పరిష్కారం కోసం ఇచ్చిన ధరఖాస్తులనే తిరిగి పలుమార్లు జిల్లా కేంద్రంలోని అధికార యంత్రాంగానికి అందజేస్తున్న సమస్యలు మాత్రం ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందనంగా మిగిలిపోతున్నాయి. ప్రధానంగా భూ సమస్యల పరిష్కారం కోసం కుప్పలు, తెప్పలుగా ధరఖాస్తులు అందుతున్నా... సమస్యలు పరిష్కరించడానికి సంబంధిత అధికారులకు ధరఖాస్తుల ప్రతులను సిఫార్సు చేసినా క్షేత్రస్థాయి అధికారులు మాత్రం తమకేమీ పట్టనవన్న చందనంగా వ్యవహరిస్తుండడంతో లబ్దిదారులు సమస్యలు తీర్చే నాధుడే కరువయ్యారు. జిల్లా కేంద్రంలో నిర్వహించే ప్రజావాణిలో 73 శాఖలకు సంబంధించిన ధరఖాస్తులు ప్రజావాణిలో స్వీకరిస్తున్నా సమస్యలు మాత్రం తీరడం లేదు. కాగా జిల్లా పంచాయతీ శాఖ పరిధిలో 71 మంది, డీఈవో శాఖకు 57, మున్సిపాలిటీ భువనగిరి 27, చౌటుప్పల్ 12, మోత్కూరు 02, డీసీఎస్‌వో 04, డీఆర్‌డీవో 52, డీపీవో 19, ఎస్‌ఈ ఇరిగేషన్ 02, ఎస్‌ఈ ట్రాన్స్‌కో 02, డీసీపీ భువనగిరి 10, డీడబ్ల్యూ30, డీఈ హౌసింగ్ 13, బీఆడీ హౌసింగ్ 10తో పాటు ఇతర శాఖలకు సంబంధించిన లబ్దిదారులు ప్రజావాణిలో ధరఖాస్తులు చేసుకున్నారు. గత 08 నెలలుగా 451 మంది ప్రజావాణిలో ధరఖాస్తులు చేసుకుంటే అందులో 243 మంది లబ్దిదారుల ధరఖాస్తులను సంబంధిత అధికారులకు సిఫార్సు చేస్తే అందులో 208 ధరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నట్లు అధికారుల గణాంకాలు వెల్లడిస్తున్నాయి. కాగా క్షేత్రస్థాయిలో సమస్యలు పరిష్కరించే స్థాయిలో ఉన్న అర్జీలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలనుజారీ చేసిన సంబంధిత శాఖల అధికారులు దాటవేసే ధోరణి అవలంభిస్తున్నారే తప్ప సమస్యలను మాత్రం తీర్చడం లేదని సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఉన్నత లక్ష్యంతో అనేకమంది నిరుపేద లబ్దిదారులు జిల్లా కేంద్రంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో ఉన్నతాధికారులకు తమ గోడును, కన్నీటి వెతలను లిఖితపూర్వకంగా విన్నవించుకున్నా సమస్యలను మాత్రం తీరకపోవడమే కాకుండా చెప్పులు అరిగేలా సంబంధిత అధికారులు తమ చుట్టూ తిప్పించుకుంటున్నారే తప్ప సమస్యలను పరిష్కరించడానికి చేతులు రావడం లేదని పలువురు లబ్దిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జిల్లా కలెక్టర్ ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణిలో స్వీకరించే ధరఖాస్తులను క్షేత్రస్థాయిలో ఎప్పటికప్పుడు పరిష్కరించడంతో పాటు సమస్యల పరిష్కారం కోసం ధరఖాస్తులు ఇచ్చిన లబ్దిదారులకు సమస్యల పురోగతిపై లిఖిత పూర్వకంగా ఎప్పటికప్పుడు తెలియజేయాలని స్పష్టమైన ఆదేశాలను జారీ చేసినా యాదాద్రి భువనగిరి జిల్లాలో మాత్రం ప్రజావాణిలో సమస్యల పరిష్కారం కోసం ఇచ్చిన ధరఖాస్తు లబ్దిదారులకు సమస్య ఏ స్థాయిలో ఉందో తెలియజేయడానికి మొగ్గు చూపకపోవడమే కాకుండా కలెక్టర్ ఆదేశాలను తుంగలో తొక్కుతున్నారన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. రోజు రోజుకు భూ సమస్యల పరిష్కారానికి వచ్చిన ధరఖాస్తులను పరిష్కారానికి చూపకపోవడమే కాకుండా లబ్దిదారులను తమ కార్యాలయాల చుట్టూ నెలల తరబడి ప్రదక్షణలు చేయించుకుంటున్నారే తప్ప సమస్యల పరిష్కారానికి మాత్రం ప్రత్యామ్నాయ మార్గాలు చూపకపోవడమే కాకుండా సమస్యలను తీర్చకపోతుండడంతో జిల్లా కేంద్రంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో సమస్యలు విన్నవించుకునే బదులు ఊరుకున్నదే ఉత్తమం అనే భావనలో అనేక మంది లబ్దిదారులు భావిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి జిల్లా కేంద్రానికి వచ్చే ప్రజావాణి సమస్యలను పరిష్కరించకుండా దాటవేసే ధోరణి అవలంభించే సంబంధిత శాఖల అధికారులపై జిల్లా కలెక్టర్ దృష్టి సారించి ఏ మేరకు కొరడా ఝులిపిస్తారో వేచి చూడాల్సిందే.

# ఘోర రోడ్డు ప్రమాదం

(మొదటి పేజీ తరువాయి..)

తీవ్రగాయాలయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పెద్దకాపర్తి వద్ద జాతీయ రహదారి విస్తరణ నిర్మాణం పనులు జరుగుతుండగా ఆదివారం తెల్లవారుజామున హైదరాబాద్ నుంచి విజయవాడ వైపు వాహనాలు నెమ్మదిగా వెళ్తున్నాయి. ఈ క్రమంలో గమనించని కంటైనర్ లారీ వేగంగా దూసుకురావడంతో ముందుగా వెళ్తున్న బెలెనో కారును వేగంగా వెనుక




నుంచి ఢీకొట్టింది. దీంతో కారు ముందున్న ట్రావెల్స్ బస్సు కిందకు దూసుకుపోయి నుజునుజ్జయింది. ఈ ఘటనలో కారులో ప్రయాణిస్తున్న సయ్యద్ నవాజ్(28) మహ్మద్ జుబేర్(28) అనే ఇద్దరు వ్యక్తులకు తీవ్రగాయాలై అక్కడికక్కడే మృతి చెందారు. వీరితో పాటుగా కారులో వెనుక కూర్చున్న సయ్యద్ సోహేబ్, సల్మాన్ అనే వ్యక్తులకు తీవ్రగాయాలయ్యాయి. మృతదేహాలతో పాటుగా ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన క్షతగాత్రులను చికిత్స నిమిత్తం నల్గొండ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. నల్గొండ పట్టణానికి చెందిన వీరంతా నల్గొండలోని బొట్టుగూడలో ఓ వెల్డింగ్ షాప్ నడుపుతున్నారు. వీరంతా కలిసి శనివారం సాయంత్రం హైదరాబాద్ లో వెల్డింగ్ పనుల నిమిత్తం కారులో వెళ్లి పనులు ముగించుకుని తిరిగి ఆదివారం తెల్లవారుజామున నల్గొండకు వస్తున్న క్రమంలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ప్రమాదం జరిగిన ఘటనలో వాహనాలు ఒకదానికొకటి ఢీకొని కంటైనర్ లారీ, రెండు ట్రావెల్స్ బస్సులు, రెండు కార్లు ధ్వంసమయ్యాయి. తెల్లవారుజామున ఈ ఘటన చోటుచేసుకోవడంతో సుమారు రెండు, మూడు గంటలమేర జాతీయ రహదారిపై ట్రాఫిక్ కు అంతరాయం ఏర్పడింది. పోలీసులు, ఎన్ హెచ్ఏఐ సిబ్బంది అక్కడికి చేరుకుని ట్రాఫిక్ ను నియంత్రించారు. మృతుల బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చిట్యాల ఎస్ఐ నకిరేకంటి ధర్మ తెలిపారు.

# గిరిజన ప్రజలకు అండగా తెలంగాణ రాష్ట్ర గిరిజన సంఘం

**హాలియా, ప్రభాతవార్త, మార్చి 2:** రాష్ట్రంలో గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి తెలంగాణ రాష్ట్ర గిరిజన సంఘం కృషి చేస్తుందని ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొర్ర శంకర్ నాయక్ అన్నారు. ఆదివారం హాలియాలోని అతిథి గృహంలో టిఆర్జిఎస్ సాగర్ నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని రాష్ట్ర సహాయ కార్యదర్శి రామావత్ నరేష్ నాయక ఆధ్వర్యంలో నిర్వహించారు. సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుంచి గిరిజనలకు రావాల్సి న సంక్షేమ పథకాలను ఇందిరమ్మ ఇల్లు రేషన్ కార్డులు ఆత్మీయ భరోసాలు అర్హులైన వారికి అందే విధంగా సంఘం నాయకులు కృషి చేయాలన్నారు. భారత రాజ్యాంగం గిరిజనలు కల్పించిన ప్రత్యేక హక్కుల అమలు కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. అనంతరం నియోజకవర్గ కోశాధికారిగా సపావత్ పృథ్వీరాజ్ చౌహాన్, నియోజకవర్గ ఉపాధ్యక్షులుగా సపావత్ శివకుమార్, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు సపావత్ గులాబీ, దేవరకొండ నియోజకవర్గం అధ్యక్షులు మూడవత్ నరేష్ నాయక్, నియోజక వర్గ ఉపాధ్యక్షులు నేనావత్ హాథిరాం నాయక్, సాగర్ నియోజకవర్గ గౌరవ సలహాదారులు జటావత్ రాములు నాయక్, అనుముల మండల అధ్యక్షులు మెగావత్ దేవేందర్, పట్టణ అధ్యక్షులు మూడవత్ అంజి నాయక్, తిరుమలగిరి మండల అధ్యక్షులు రమావత్ రమేష్ నాయక్, నియోజకవర్గ కమిటీ సభ్యులు జటావత్ బద్రు నాయక్, పట్టణ ఉపాధ్యక్షులు లావుడియా,




రాజేంద్రప్రసాద్, పట్టణ సహకా కార్యదర్శి ఆడావత్ అశోక్ నాయక్, మండల ఉపాధ్యక్షులు జటావత్ నిమ్మ నాయక్, పీఏ పల్లి మండల అధ్యక్షులు రమావత్ ఆంజి, తిరుమలగిరి సహాయ కార్యదర్శి నేనావత్ ముని నాయక్ లను ఎన్నుకొని వారికి నియామక పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రమావత్ జవహర్ నాయక్, జిల్లా ఉపాధ్యక్షులు నేనెవత్ అశోక్ నాయక్, కోర్ర రాజు, నియోజకవర్గ అధ్యక్ష, కార్యదర్శులు రమావత్లాలు నాయక్, రమావత్ రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యా, ఉపాధి కల్పన ద్వారానే సామాజిక అభివృద్ధి: అనిల్ కుమార్

**హాలియా, ప్రభాతవార్త, మార్చి 2:**



విద్యా, ఉపాధి కల్పన ద్వారానే సామాజిక అభివృద్ధి జరుగుతుందని ఏకే ఫౌండేషన్ చైర్మన్ కట్టేబోయిన అనిల్ కుమార్ అన్నారు. ఆదివారం హాలియాలోని శ్లోకా పాఠశాలలో ఏకే ఫౌండేషన్ ఆధ్వర్యంలో జాబ్ మేళాను నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి నిరుద్యోగ యువత నైపుణ్యాలు మెరుగుపరచుకొని అవకాశాలు అందిపుచ్చుకోవాలని యువత అభివృద్ధికి ఏకే ఫౌండేషన్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు. జాబ్ మేళాకు నాగార్జునసాగర్ నియోజకవర్గ, మిర్యాలగూడ, నల్లగొండ ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో యువతీ యువకులు పాల్గొనగా వారికి క్వస్ క్రాప్, ఫోక్స్ కాన్ కంపెనీ ప్రతినిధులు అభ్యర్థులకు కంపెనీ ప్రొఫైల్, జాబ్ ప్రొఫైల్ గురించి వివరించి ఇంటర్వ్యూలు నిర్వహించగా ఎంపికైన 50 మంది అభ్యర్థులకు ఫౌండేషన్ చైర్మన్ అనిల్ కుమార్ నియామక పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు సునీల్ రావు, రాధిక, రాజిరెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు రాజేష్, తుమ్మరకోటి రమేష్, ఫౌండేషన్ సభ్యులు మన్నెం కోటి, మోకరాల అనిల్, మేకల మహేష్ యాదవ్, శేఖర్ గౌడ్, రావుల రాము, మోహన్ చారి, గంగుల అంజి, చరణ్, యువతీ యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరం అభినందనీయం : సీఐ జనార్దన్ గౌడ్

**హాలియా, ప్రభాతవార్త, మార్చి 2:**



నిరుపేదలకు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమని హాలియా సీఐ జనార్దన్ గౌడ్ అన్నారు. ఆదివారం హాలియా పట్టణంలోని ఆదిత్య కేర్ హాస్పిటల్ ఎండి డాక్టర్ నులక రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఉచిత గుండె వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ పాల్గొని మాట్లాడుతూ ఇటీవల కాలంలో గుండె జబ్బులు విపరీతంగా పెరిగాయని, హార్ట్ స్ట్రోక్ తో అనేకమంది ప్రాణాలు కోల్పోతున్నారని అన్నారు. గుండెపోటు గురైన వెంటనే సిపి ఆర్ ను చేయడం ద్వారా మనిషి ప్రాణాలను కాపాడే అవకాశం ఉందన్నారు. ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. వైద్య శిబిరంలో భాగంగా 500 మందికి బిఎం టి, షుగర్, బిపి, ఈసీజీ, తొడి ఏకో వంటి పరీక్షలను ఉచితంగా చేశారు. అనంతరం రోగులకు ఉచితంగా మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో డాక్టర్లు రాఘ వేందర్ రెడ్డి, పృద్వి రెడ్డి, హార్థిక్, పవన్ తేజ, ఇంద్రసేనారెడ్డి, పాల్వాయి వెంకటరెడ్డి, కే.రవీందర్ రెడ్డి, బి. ఎల్ ఎన్ రెడ్డి, చెన్ను వీరారెడ్డి, రిక్కల ధనుంజయ రెడ్డి, చెన్ను నర్సిరెడ్డి, నులక వెంకట్ రెడ్డి, చీదల్ల లింగయ్య చిట్టిపోలు సురేందర్,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీశ్రీశ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి కళ్యాణ మహోత్సవం

**నిడమనూరు ప్రభాతవార్త మార్చి 2**



శ్రీ శ్రీ శ్రీ గోవిందమాంబ సమేత వీరబ్రహ్మేంద్రస్వామి వార్ల14 వ చతుర్దశి కళ్యాణ మహోత్స వము నిడమనూరు మండల కేంద్రంలో ఆదివారం కళ్యాణ మహోత్స వం అత్యంత వైభవంగా విశ్వబ్రాహ్మణులు మరియు మండల భక్తుల సహకారంతో నిర్వహించడం జరిగింది. ఉదయం సుప్రభాత సేవ మొదలుకొని, గణపతి పూజ, ఎదుర్కోలు 10. గంటల 45 నిమిషాలకు కళ్యాణ మహోత్స వం వైభవంగా నిర్వహించడం జరిగింది. కళ్యాణం అనంతరం మహా అన్న దాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ మహా అన్నదానికి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చినారు. ఈ కార్యక్రమంలో గుడి పూజారి బ్రహ్మశ్రీ కొల్లూరు అశోక్ చార్యులు సెక్టోరియల్ రైతు , మేరెడ్డి వెంకట్ రాహుల్, నిడమనూర్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ అంక తి సత్యం, విశ్వనాధుల రమేష్, తుడుముల రాములు, విశ్వనాధుల బ్రహ్మాచారి, తుడిమెల్ల రాములు, లక్ష్మణ్ చారి, ఇంజమూరి ప్రభాకర్, బొల్లం రవి, బొల్లం సైదులు ఎం వెంకటయ్య, నరసింహ చారి తిరుపతాచారి, విశ్వనాధుల మధు, వెంకన్న, సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ప్రతిభా పరీక్షలను సద్వినియోగం చేసుకోవాలి: ఎంఈఓ

**హాలియా, ప్రభాతవార్త, మార్చి 2:** విద్యార్థులు ప్రతిభా పరీక్షలను సద్వినియోగం చేసుకోవాలని అనుముల మండల విద్యాధికారి గుండా కృష్ణమూర్తి, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కోరే రమేష్ లు అన్నారు. ఆదివారం హాలియాలో జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఎస్ఎఫ్ఐ నల్లగొండ జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్ ప్రశ్నా పత్రాలను జిల్లా గైడర్ సిహెచ్ లక్ష్మీనారాయణతో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు మొదటిసారిగా కామన్ పరీక్షలు రాయడానికి సిద్ధమవుతున్న తరుణంలో విద్యార్థులలో దాగివున్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు విద్యార్థులలో భయం, ఆందోళన లాంటివి లేకుండా ధైర్యంగా పరీక్షలు రాయడం కోసం ఈ ప్రతిభా పరీక్షలు




ఉపయోగపడతాయన్నారు. విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి మంచి మార్కులతో పాసై ఉన్నత స్థానాలకు ఎదగాలన్నారు. కార్యక్రమంలో పెద్దవూర, అనుమల మండల కార్యదర్శులు సాయి, వర్షిత్, అంజి, శివ తదితరులు పాల్గొన్నారు.

# బిగ్ టివి ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంపు గ్రాండ్ సక్సెస్

..మలక్‌పేట్ యశోద హాస్పిటల్ వైద్య బృందంచే వైద్యం

...ఉచితంగా మందుల పంపిణి

..కార్పోరేట్ వైద్యసేవలపట్ల బిగ్ టివికి కృతజ్ఞతలు

**కొండమల్లేపల్లి,2మార్చి,ప్రభాతవార్త:** బిగ్ టివి ఆధ్వర్యంలో హైద్రాబాద్ మలక్‌పేట్ యశోద హాస్పిటల్ వారి సౌజన్యంతో పసునూరి యుగేందర్‌రెడ్డి సహకారంతో ఆదివారం కొండమల్లేపల్లిలో మెగా మెడికల్ క్యాంపు నిర్వహించారు. బిగ్‌టివి మెగా మెడికల్ క్యాంపులో మండల కేంద్రంతోపాటు వివిద గ్రామాలకు చెందిన 202 మంది వైద్య పరీక్షలు నిర్వహించు కున్నారు.ఈ మెగా మెడికల్ క్యాంపులో 20మందితో కూడిన వైద్య బృందం పాల్గొనగా,రాండమ్ బ్లడ్ షుగర్,బ్లడ్ ప్రెషర్,ఈసీజీ,2డి ఎకో,బోన్ మినరల్ డెన్సి టీ,కంటి,దంత పరీక్షలతోపాటు కార్డియాలజీ,ఆర్థోపెడిక్,గైనకాలజిస్ట్, జనరల్ పిడియాట్రిషన్ విభాగాలకు సంబందించించిన ప్రముఖ వైద్యులచే ఉచిత పరీక్షలు నిర్వహించి,ఒక్కొక్కరికి 5రోజులకు సరిపడా మందులు ఉచితంగా పంపిణి చేశారు.85మందికి కంటి పరీక్షలు నిర్వహించగా,వారిలో 30మందికి ఆపరేషన్ అవసరం ఉన్నదని,క్యాంపులో వైద్యులు ఇచ్చిన ప్రిస్క్రిప్షన్‌తో నెల రోజుల వ్యవధిలోపు వస్తే ఉచితంగా ఆపరేషన్ నిర్వ హిస్తామని దిల్‌షుక్‌నగర్‌కు చెందిన వాసన్ ఐకేర్ సిబ్బంది పేర్కొన్నారు.గిరిజన ప్రాంతమైన దేవరకొండ నియోజకవర్గం పరిధిలో హైద్రాబాద్ మలక్‌పేటకు చెందిన కార్పోరేట్ హాస్పిటల్ యశోద హాస్పిటల్ వైద్య బృందంచే ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించడం,కార్పోరేట్ వైద్యాన్ని అందించడంపట్ల స్థానికులు బిగ్ టివి యాజమాన్యానికి ,వైద్య బృందానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఇలాంటి సేవా కార్యక్రమాలతో బిగ్ టివి ముందుకు సాగాలని ,ఇంకా పెద్ద ఎత్తున మెగా మెడికల్ క్యాంపులు చేపట్టి ప్రజలకు మరింత చేరువ కావాలని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటిసి సలహాదారులు పసునూరు యుగంధర్‌రెడ్డి, బిగ్ టివి దేవరకొండ డివిజన్ రిపోర్టర్ కొమ్మినేని ఆంజనేయులు యాదవ్, మలక్‌పేట్ యశోద హాస్పిటల్స్ సీనియర్ మేనేజర్ వాసు కిరణ్‌రెడ్డి,క్యాంపు ఇన్చార్జ్ శ్రీధర్, వైద్య బృందంతోపాటు లింగం, సాయి, శ్రీను, మురళి, తదితరులు పాల్గొన్నారు.



# నూతన వధూవరులను ఆశీర్వదించిన పాల్వాయి స్రవంతిరెడ్డి



**మునుగోడు,2మార్చి,ప్రభాతవార్త:** మండల పరిధిలోని సింగారం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గురుజ భిక్షంగౌడ్ అంజమ్మ దంపతుల కుమారుని వివాహానికి ముఖ్య అతిథిగా బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు పాల్వాయి స్రవంతిరెడ్డి హాజరయ్యారు.ఆదివారం మండల కేంద్రంలోని మహాలక్ష్మి ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన నాగరాజు గౌడ్ తేజస్విని వివాహ కార్యక్రమాన్ని తిలకించి నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మారగోని అంజయ్యగౌడ్,మేకల శ్రీనివాస్‌రెడ్డి, పాల్వాయి వెంకట్‌రెడ్డి,సురిగి లింగస్వామి,ఐతగోని విజయ్,తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టు రఘు మృతి బాధాకరం..



**కోదాడ, మార్చి 2, ప్రభాతవార్త:** ఎలక్ట్రానిక్ మీడియా కోదాడ నియోజకవర్గ అధ్యక్షులు జర్నలిస్టు పడిశాల రఘు మృతి తనకు ఎంతో బాధ కలిగించిందని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ అన్నారు. ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన రఘు కుటుంబ సభ్యులను పరామర్శించేందుకు ఆదివారం కోదాడ పట్టణం అంబేద్కర్ కాలనీలోని రఘు నివాసానికి వెళ్లి మాదిగ జర్నలిస్టు ఫోరం, ఎంఆర్పీఎస్ నాయకులు తో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. మీడియా రంగంలో సుదీర్ఘకాలం అనుభవం ఉన్న రఘు సమాజంలో మార్పునకు, జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి నిరంతరం నిస్వార్ధంగా పనిచేశారని ఆయన సేవలను కొనియాడారు. రఘు కుటుంబానికి మాదిగ జర్నలిస్టు ఫోరం ఎమ్మార్పీఎస్ పక్షాన అండగా ఉండి ఆదుకుంటామని హామీ ఇచ్చారు. అదేవిధంగా ప్రభుత్వం జర్నలిస్టులకు అండగా ఉండి వారి సమస్యలను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపూరి రాజు మాదిగ, పిడమర్తి గాంధీ, యలమర్తి రాము చెరుకుపల్లి శ్రీకాంత్, కొండపల్లి ఆంజనేయులు, వడ్డేపల్లి కోటేష్ మాదిగ, చీమ శేఖర్, ఏపూరి సత్యరాజు, కాంపాటి శ్రీను, గంధం యాదగిరి, గంధం పాండు, బెజవాడ శ్రావణ్, రావి స్నేహాలత చౌదరి, తమలపాకుల లక్ష్మీనారాయణ గుడిపాటి కనకయ్య, ఏపూరి సునీల్ రత్నాకర్, మిట్ట గనుపుల మోషయ్య, మల్లెపంగు సూరి, మొలుగూరి సైదులు, కర్ల విజయరావు , ధన మూర్తి, సాయి, కాంపాటి గోపి, మాదాసు రవి, తదితరులు పాల్గొన్నారు.




## సంక్షేమ పథకాలను ప్రచారం చేయాలి



**నడిగూడెం, మార్చి 2, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వము ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గుండు మహేందర్ గౌడ్ కోరారు. ఆదివారం మండలంలోని ఈకే పేట గ్రామంలో ,తండాలో యూత్ కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో నూతన గ్రామ శాఖ కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ కమిటీ సభ్యులంతా పార్టీ బలోపేతానికి ప్రభుత్వ పథకాలను ప్రజలకు తెలియపరిచేందుకు కృషి చేయాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులకు గెలుపుకు కృషి చేయాలన్నారు. యూత్ కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షుడిగా బొల్లి కొండ నాగేందర్ ఈకే పేట తండ అధ్యక్షుడిగా భూక్య నరేష్ ను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు దేవ బత్తిని రమేష్ మండవ నర్సయ్య గారు పాల్గొన్నారు.

## ఉపాధి పనులు కల్పించేందుకు నిర్ణయం

**నడిగూడెం, మార్చి 2, ప్రభాతవార్త:** గ్రామాల్లో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పనులు కోరిన కూలీలందరికీ పనులు కల్పించేందుకు నిర్ణయించారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ ఆయా మండలాల అధికారులను ఆదేశించారు. ఈ వేసవిలో కూలీలకు పనులు అంతగా ఉండని కారణంగా కోరిన వారందరికీ పనులు కల్పించాలని సూచించారు. గ్రామాల్లో ఉపాధి పనులు ప్రారంభమయ్యాయి. ఏ ఏ పనులు చేపట్టాలో ముందుగానే నిర్ణయించారు. ఉన్నత అధికారుల అనుమతి కూడా తీసుకున్నారు. పనులు మంజూరు కావడంతో ప్రారంభించారు. ఈ వేసవిలో పెద్ద ఎత్తున ఇంకుడు గుంతలు తీయనున్నారు. అంతేకాకుండా వ్యవసాయ క్షేత్రాల్లో పనులు చేపట్టేందుకు నిర్ణయించారు. సంవత్సరంలో వంద రోజులు పనులు కల్పించేందుకు నిర్ణయించిన నేపథ్యంలో కూలీలందరికీ పనులు ఇవ్వనున్నారు. ముందుగా జాబ్ కార్డులు కూడా తీసుకుంటున్నారు. జిల్లా వ్యాప్తంగా ఉపాధి పనులు ప్రారంభమయ్యాయి. వేసవిలో వ్యవసాయ కూలీలకు గ్రామాల్లో పనులు దొరకక పట్టణ ప్రాంతాలకు వలస వెళ్తున్నారు. ఈ క్రమంలో ఉపాధి పనులు కల్పిస్తే స్థానికంగా ఉపాధి మెరుగుపడుతుందని పనులు కల్పించనున్నారు.

## అంగరంగ వైభవంగా ఆలయంలో విగ్రహ ప్రతిష్టలు

### గోవింద నామస్మరణ మధ్య ధ్వజస్తంభ ప్రతిష్ట



**కారేపల్లి మార్చి 2 ప్రభాతవార్త** మండల కేంద్రమైన కారేపల్లి యందు నూతనంగా నిర్మించిన వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో పూజారుల వేదమంత్రాలు గోవింద నామ స్మరణం తో ఆదివారం విగ్రహ ప్రతిష్టలు అంగరంగ వైభవంగా జరిగాయి. ప్రతిష్ట ప్రధానాద్వర్యులు బ్రహ్మశ్రీ దోనోజు పరి పూర్ణాచార్యులు పూజారుల బృందం ఆధ్వర్యంలో శ్రీమద్విరాట్ వీరబ్రహ్మేంద్రస్వామి సిద్ధ మూర్తి భవాని శంకర స్వామి నందీశ్వర గణపతి శిలా ధ్వజస్తంభ శిఖర కలిస ప్రతిష్ట నవగ్ర ప్రతిష్ట మహోత్సవాలు ఉదయం 9 50 నిమిషాలకు ఉత్తరాభాద్ర నక్షత్రయుక్త మేష లగ్న పుష్కరాంశ సముహూర్తాన ప్రతిష్టించారు. కలాన్యాస హోమాలు అనంతరం మహా పూర్ణావతితో ప్రతిష్టల మహోత్సవాలు ముగిశాయి. సింగరేణి మండల పరిసర గ్రామాల ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చి పూజల్లో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. నిర్వహణ కమిటీ వారు ఏర్పాటుచేసిన అన్న ప్రసాద కార్యక్రమంలో భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. వైరా శాసనసభ్యులు మాలోతు రామదాసు నాయక్ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలకు హాజరు కాగా ఆలయ కమిటీ సభ్యులు స్వాగతం పలుకుతూ ఆలయంలో ప్రతిష్టించిన విగ్రహాల వద్ద ప్రత్యేక పూజలు పాల్గొన్నారు. ఆలయ కమిటీ శాలువా కప్పి ఎమ్మెల్యేను సన్మానించారు యాగశాల యందు హోమ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వీరబ్రహ్మేంద్ర స్వామి ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలని కోరుకున్నట్టు తెలిపారు.

## అక్రమంగా ఇసుకను తరలిస్తున్న లారీలు పట్టివేత



**కోదాడ, మార్చి 2 ,ప్రభాతవార్త:** ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఆంధ్ర ప్రాంతం నుండి తెలంగాణకు ఇసుకను తరలిస్తున్న లారీలను పట్టుబడి చేసినట్లు రూరల్ పోలీసులు తెలిపారు. రూరల్ ఎస్సై అనిల్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం కృష్ణాజిల్లా నందిగామ ప్రాంతంలోని మున్నేరు వాగు నుండి కోదాడ పట్టణానికి అక్రమంగా ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్న లారీలను ఆదివారం ఉదయం మండల పరిధిలోని రామపురం క్రాస్ రోడ్డు వద్ద పట్టుకున్నట్లు ఆయన తెలిపారు లారీ డ్రైవర్లను అదుపులోకి తీసుకొని డ్రైవర్లు లారీల ఓనర్లపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**మునగాల ఫిబ్రవరి 2 ప్రభాతవార్త** మునగాల మండల కేంద్రంలో జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో199899 పూర్వ విద్యార్థుల సమ్మేళనాని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు 25 సంవత్సరాలకు చదువుకున్న పాఠశాలలో కలుసుకోవడం జరిగింది. పదో తరగతి విద్యాభ్యాసంలో ఆనాటి మధుర అనుభూతులను చేసుకుంటూ ఆనందోత్సవ మధ్య గడపడం జరిగింది. ఇప్పుడు వారు చేస్తున్న విధివిధానాలను ఒకరికొకరు చర్చించుకున్నారు. ఆనాటి గురువులను శాలువాలతో మెమొంటోలతో ఘనంగా సత్కరించారు. పూర్వ విద్యార్థులు కుటుంబ సమేతంగా ఈ కార్యక్రమంలో పాల్గొని కుటుంబ సభ్యులకు వారి యొక్క స్నేహితులను పరిచయం చేయడం జరిగింది. గతంలో చనిపోయిన తోటి స్నేహితులకు సహాయపడేందుకు సమిష్టిగా నిర్ణయం తీసుకున్నారు. ఆర్థికంగా వెనుకబడిన వారికి కూడా తమ వంతు ప్రోత్సాహం అందించేందుకు ముందుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రిజర్వేషన్లు కల్పించాలి

**నడిగూడెం, మార్చి 2, ప్రభాతవార్త:** దివ్యాంగులకు రాజకీయపరంగా రిజర్వేషన్లు కల్పించాలని ఆ సంఘం నాయకులు డిమాండ్ చేస్తున్నారు. దివ్యాంగులు కూడా వివిధ పార్టీల అభ్యర్థుల గెలుపు విషయంలో తమ వంతు సహకారాన్ని అందిస్తున్నందున రిజర్వేషన్లు కల్పించి రాజకీయంగా ఎదుగుదలకు తోడ్పడాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు. వివిధ రంగాలలో వికలాంగులు రాణిస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. విద్య ఉద్యోగ రంగాలలో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని భవిష్యత్తును మంచి మార్గంలో తీర్చిదిద్దుకుంటున్న దివ్యాంగులకు రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలని కోరుతున్నారు. ఈ మేరకు రాష్ట్రంలోని పలుచోట్ల దివ్యాంగులు ఆందోళన కార్యక్రమాలు కూడా చేపడుతున్నారు. ప్రభుత్వము స్పందించకపోతే భవిష్యత్తు కార్యాచరణ ప్రణాళికను రూపొందించి ఆందోళనను ఉధృతం చేస్తామని వారు అంటున్నారు.

## యూత్ కాంగ్రెస్ బలోపేతంపై ఫోకస్

**నడిగూడెం, మార్చి 2, ప్రభాతవార్త:** గ్రామాల్లో యూత్ కాంగ్రెస్ బలోపేతంపై మండల యూత్ కమిటీ ఫోకస్ పెట్టింది. ఇప్పటికే సగం గ్రామాల్లో గ్రామ కమిటీలను ఏర్పాటు చేశారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపులో యూత్ కాంగ్రెస్ ప్రధాన భూమిక వహించాలని ఉద్దేశంతో కమిటీలను వేస్తున్నారు. అన్ని గ్రామాల్లో కమిటీలను వేసి యూత్ కాంగ్రెస్ ను బలోపేతం చేయడంతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలను గడపగడపకు ప్రచారం చేసి ప్రజలను చైతన్య పరచనున్నట్లు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండు మహేందర్ గౌడ్ తెలిపారు. స్థానిక సమరంలో యూత్ కాంగ్రెస్ ప్రధాన భూమిక వహిస్తుందన్నారు. ఎన్నికల్లో యూత్ కూడా పోటీ చేసి ప్రజలకు సేవ చేసేందుకు కంకణం కట్టుకుందన్నారు. మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి, మండల అభివృద్ధికి కోట్ల రూపాయలు మంజూరు చేయించి అభివృద్ధి చేస్తున్న విషయాన్ని ప్రజలకు వివరించేందుకు యూత్ కాంగ్రెస్ సమాయత్తమైంది. అభివృద్ధిని చూసి ప్రజలు గ్రామాల్లో స్థానిక సమరంలో ఆశీర్వదించేందుకుగాను ప్రణాళిక బద్ధంగా యూత్ కాంగ్రెస్ ముందుకు వెళ్తుంది.

## ఆకట్టుకుంటున్న విరగ బూసిన మామిడి పూత

**నేలకొండపల్లి, మార్చి 2 ప్రభాతవార్త:** నేలకొండపల్లి టూ కూసుమంచి రోడ్డు లోని మూటాపురం గ్రామం వద్ద ఆర్అండ్‌బి రహదారి ప్రక్కన గల మామిడి చెట్టు పూత విగరబూసి చూపరులకు కంటికి ఇంపుగా కనిపిస్తోంది. దీంతో రహదారి వెంట వెళ్ళే ప్రయాణీకులు, పాచారుల మనసు దోచేస్తోంది. ఆపై మామిడి చెట్టు వద్దకు వెళ్ళి వారు సెల్ఫీలు తీసుకుంటూ తెగ సంబరపడి పోతుండటాన్ని ఆదివారం ' 'ప్రభతవార్త' దృష్టిలో పడటంతో కెమేరా క్లిక్ మనిపించింది.

# వలసెల్లిపోయింది ఊరు... నేడు వల్లకాడయ్యింది సూడు...









**మర్రిగూడ,2మార్చి,ప్రభాతవార్త:** మునుగోడు నియోజకవర్గం,మర్రిగూడ మండలం శివన్నగూడ(చర్లగూడ) ప్రాజెక్టు ముంపు గ్రామాల్లో భాగంగా నర్సిరెడ్డిగూడెం గ్రామస్తులు వలస వెళ్లిపోయారు. ఊరు ఊరందతా దిక్కు తోచనివిదంగా కంట నీరు పెట్టి తమ ఇంటి సామాన్లను పొరుగూర్లకు తరలించారు. తాత ముత్తాతలు సంపాదించిన ఆస్తులు ప్రాజెక్టు నిర్మాణంలో కను మరుగవు తండటంతో విలపిస్తూ వెళ్లిపోయారు. దీంతో ఊరు ఊరంతా ఖాళీ కావడంతో వల్లకాడులా తలపిస్తూ నిర్మానుష్య మైంది. నర్సిరెడ్డి గ్రామం పూర్తి స్థాయిలో నష్ట పరిహారం ,ప్లాట్లు ఇప్పించాలంటూ పలుమార్లు అధికారులను, ప్రభుత్వాన్ని అడ్డుకున్నారు. గత ప్రభుత్వ విధానాల వల్ల తమ ఆశలు అడియాశలు అయ్యాయంటూ కన్నీరు అయ్యారు. నర్సిరెడ్డి గూడెం గ్రామంలో మొత్తం 760మంది జనాబా ఉండగా, 360మంది ఓటర్లు ఉన్నారు. ఇందులో భాగంగా డిఎల్ఐఎస్ 151 కాదా, ఆర్అండ్ ఆర్కు చెందిన 289 కుటుంబాలు ఉన్నాయి. 18 సంవత్సరాలు పైబడి ఉన్న మరో 38మందికి ప్లాట్లు రాలేదు. కొంత అసైన్మెంట్ భూములకు కూడా ప్రభుత్వాలు నష్టపరిహారం అందించక పోగా, ఇప్పటివరకు ఎదురు చూశారు. తమ గ్రామంలోని భూములు ,మూగ జీవాలు, పచ్చదన పొలాలు, చెట్లు చెర్లగూడ ప్రాజెక్టు కాలగర్భంలో కలుస్తున్నందున తమ బ్రతుకు దెరువు కోసమో ఊరు ఊరంతా వలస వెళ్లి పోడంతో బ్రతుకు చిధ్రమైంది. చేతి వృత్తిదారులకు పని కరువైంది. గ్రామంలో కల్లుగీత కార్మికులు 90మంది చెందిన 1200 తాడి చెట్లు కాలగర్భంలో కలిసిపోయాయి. 200పశువులు, 70మేకలు, 400కోళ్ళ, ఇంటిముందు కాపలా ఉన్న కుక్కలు సైతం విడిచి పోవడంతో ప్రతి ఒక్కరూ కన్నీటి పర్యంతమయ్యారు. వందలకు పైగా కొబ్బరి, నిమ్మ, జామ, మామిడి చెట్లు విడిచి పెట్టలేక వెనుదిరిగి విలపించారు. తాత ముత్తాతలు తరతరాలుబడి సంపా దించిన ఆస్తులను విడిచి ,ఇరుగు పొరుగవారిని వదులుకోలేక ఒకరినొకరు ఆలింగనం చేసుకొని కన్నీరుమున్నీరు అయ్యారు. గ్రామంలో ఉన్న అంగన్వాడీ భవనం, ప్రభుత్వ పాఠశాల మూతపడింది. తమ పిల్లల భవిష్యత్తు కూడా ఆలాపనగా మిగలడంతో దిక్కుతోచని పక్షులవలె గుట్టకొకరూ, పుట్టకొకరు లెక్కన పక్క గ్రామాలకు వలస వెళ్లారు. నిర్వాసితుల కుటుంబాలకు ప్రతి ఒక్కరికీ 10లక్షల రూపాయలతో ఇల్లు నిర్మించి ఇవ్వాలని నర్సిరెడ్డి గూడ గ్రామస్తులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. చదవుకున్న నిరుద్యోగికి ఉద్యోగం లేదా ఉపాధి కల్పించి ఆదు కోవాలని కోరుతున్నారు. ఇప్పటికైనా ఈ ప్రభుత్వం తమకు కావలసిన మౌలిక సదుపాయాలను కల్పించి ఆదుకోవాలని ప్రభుత్వం తరుపున పూర్తిస్థాయిలో న్యాయం చేకూర్చే విదంగా సహకారం అందించాలని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ గోపాల్ రెడ్డిని నర్సిరెడ్డిగూడ గ్రామస్తులు కోరుతున్నారు.

# మునుగోడు వార్త

## సంబరంగా సెయింట్ జోసెఫ్ స్కూల్ వార్షికోత్సవం

...ఆకట్టుకున్న స్వాతంత్ర్య సమరయోధుల పాత్రలు

...కనువిందుగా విద్యార్థుల సంస్కృతిక కార్యక్రమాలు



**మునుగోడు,2మార్చి,ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని సెయింట్ జోసెఫ్ సిబీఎస్ఈ స్కూల్ వార్షికోత్సవ వేడుకలు శనివారం రాత్రి సంబరంగా సాగాయి. ముఖ్య అతిథులుగా టి.డేన్నిస్‌రెడ్డి, టి.జోసెఫ్ సుధీర్‌రెడ్డి హాజరయ్యారు. స్కూల్ ఆడిటోరియంలో నిర్వహించిన వార్షికోత్సవ వేడుకలను జ్యోతి ప్రజ్వలతో ప్రారంభించి విద్యార్థులు, స్కూల్ యాజమాన్యంను ఉద్దేశించి మాట్లాడారు. విద్యార్థులు లక్ష్యాలను నిర్ధేశించుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. అందుకు అత్యాధునిక వసతులతో సిబీఎస్ఈ స్కూల్ మునుగోడు పట్టణంలో ఏర్పాటు చేయడం ఈ ప్రాంత ప్రజల అదృష్ట మన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని స్కూల్ పేరు ప్రఖ్యాతలను అంతర్జాతీయ స్థాయిలో ఇనుముడింపజేయాలన్నారు. మంచి క్రమశిక్షణ గల ఆంగ్ల టీచర్లు, ప్రశాంతమైన వాతావరణం, సుందరమైన క్రీడా మైదా నాలు ఇక్కడ ఏర్పాటు గమనించదగ్గ విషయమన్నారు. సెయింట్ జోసెఫ్ సిబీఎస్ఈ అకాడమీ డైరెక్టర్ టి.జగన్‌మోహన్‌రెడ్డి మాట్లాడుతూ వేసవిలో స్విమ్మింగ్‌పూల్ ఏర్పాటు చేసి విద్యార్థులకు ఎండనుంచి ఉపసమనం కల్పిస్తామని తెలిపారు. జిల్లా మండల స్థాయిలో ఏర్పాటు అథ్లెటిక్ మీట్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మెమోంటోలు, షీల్డ్‌లను ముఖ్య అతిథులచే అందజేశారు. తదనంతరం వారిన్షకోత్సవం వేడుకల సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు ప్రదర్శించిన సంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థుల తల్లిదండ్రులతోపాటు ఉపాధ్యాయులను కనువిందు పరిచాయి. ముఖ్యంగా స్వాతంత్ర సమరయోధుల పాత్రలతో ఆనాటి బ్రిటిష్ దొరలపై ప్రాణాలను సైతం లెక్క చేయకుండా స్వాతంత్ర్యం కోసం ఉధ్యమ చేసి ప్రాణాలను విడిచిన ఉధ్యమకారుల ఉదంతం అందరినీ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ ఏలియాబిత్ రాణి, మాజి సర్పంచ్ మిర్యాల వెంకన్న, మాజీ ఎంపిటిసి బొడ్డు శ్రావణి నాగరాజుగౌడ్, స్కూల్ టీచర్స్, విద్యార్థుల తల్లిదండ్రలు, తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగులకు రిజర్వేషన్ కల్పించేంతవరకు ప్రభుత్వంపై పోరాటం తప్పదు

...వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్

..ముక్కు నేలకురాసి వికలాంగుల వినూత్న నిరసన



**మునుగోడు,2మార్చి,ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో త్వరలో జరుగనున్న పంచాయతీ ఎన్నికల్లో వికలాంగులకు రాజకీయ రిజర్వేషన్ కల్పించేంతవరకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వంపై తమ పోరాటం కొనసాగిస్తామని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ అన్నారు. ఆదివారం మునుగోడులోని అంబేద్కర్ చౌరస్తావద్ద వికలాంగులకు పంచాయతీ ఎన్నికల్లో రాజకీయ రిజర్వేషన్ కల్పించేందుకు ముందుకు రాకుండా వికలాంగుల సమాజాన్ని చిన్న చూపు చూస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాలనా తీరును నిరసిస్తూ సంఘం నేతలతో కలిసి ముక్కు నేలకు రాసి వికలాంగులు వినూత్న నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ 78ఏండ్ల స్వతంత్ర భారతదేశ చరిత్రలో సకలాంగుల పాలకులచే వంచింపబడి అభివృద్ధికి నోచుకోని అట్టడుగున ఉన్న ఏకైక సామాజిక వర్గం వికలాంగుల సమాజమని, వారిని కేవలం ఓటు బ్యాంకు రాజకీయాలకోసం వాడుకుంటూ అడుగడుగునా వారి సంక్షేమాన్ని విస్మరిస్తూ వికలాంగుల సమస్యలపై చట్ట సభలోకల మాట్లాడక పోవడంతో సకలాంగుల పాలనలో తమకు సంక్షేమ జరగదని గుర్తించి పంచాయతీ నుండి పార్లమెంటు వరకు విక లాంగుల దమాషా ప్రకారం రాజకీయ రిజర్వేషన్ కల్పించాలని, దేశంలో, రాష్ట్రంలో ఉన్న రాజకీయ పార్టీలపై రాజీలేని పోరాటాలను కొన సాగించేందుకు సిద్ధమవు తున్నామని అన్నారు. ముఖ్యంగా రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీ వికలాంగులకు రాజకీయ రిజర్వేషన్ కల్పిస్తామని ఏఐసిసి ఎన్నికల మేనిఫెస్టోలో పొందు పరిచి నేటికీ నేరవేర్చడానికి ముందుకు రాకుండా తెలంగాణ పంచాయతీ ఎన్నికల్లో రిజర్వేషన్ కల్పించ కుండానే ఎన్నికలకు వెళ్లేందుకు కుట్రలు చేస్తున్న నేపథ్యంలో ఈ వినూత్న నిరసన కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. వికలాంగులకు పంచా యితీ ఎన్నికల్లో వికలాంగులకు రిజర్వేషన్ కల్పించేందుకు ప్రభుత్వం ముందుకు రావాలని, లేనిఎడల రిజర్వేషన్ సాధనకై రేవంత్‌రెడ్డి ప్రభుత్వంపై పెద్ద ఎత్తున తమ పోరాటాలను కొనసాగిస్తామని స్పష్టం చేశారు. సంఘం మునుగోడు మండల అధ్యక్షులు తలారి సహదేవుడు అధ్యక్షతన జరిగిని ఈ నిరసన కార్యక్రమంలో సంఘం నల్లగొండ జిల్లా అధ్యక్షులు చిన్నపాక మత్స్యగిరి, రాష్ట్ర మహిళా నాయకురాలు గుడిపల్లి సుమతి, మునుగోడు మండల ఉపాధ్యక్షులు ఒంటెపాక ముత్తయ్య, సంఘం చండూరు మండల అధ్యక్షులు ఆకారపు వెంకన్న, రేణుక ,అలివేలు, మంగమ్మ, సైదమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## మాదిగ అమరవీరులకు నివాళులర్పించిన ఎమ్మార్పిఎస్ నాయకులు

..30ఏండ్ల పోరాట ఫలితమే ఎస్సీ వర్గీకరణ

**మునుగోడు,2మార్చి,ప్రభాతవార్త:** మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు ప్రతి సంవత్సరం మార్చి 1వ తేదీన ఎస్సీ వర్గీకరణ పోరాటంలో అసువులు బాసిన మాదిగ అమరవీరుల సంస్మరణ దినోత్సవంగా పాటిస్తూ ,ఇందులో భాగంగా ఆదివారం మండల కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో ఎమ్మార్పిఎస్ మండల నాయకుల ఆధ్వర్యంలో మాది అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి కొవ్వొత్తులతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పిఎస్ ముండల మాజీ అధ్యక్షులు పందుల సంపత్ మాట్లాడుతూ అమరుల త్యాగాలను జాతి ఎన్నటికీ మరువదని, పోరాట స్ఫూర్తిని విడువదని, అమరులు చిందించిన నెత్తుచుక్కల సాక్షిగా ఎస్సీ వర్గీకరణ సాధించామని ,అది సంపూర్ణంగా ఉండేలా జాతి కోసం ,సమాజ హితంకోసం మంద కృష్ణ మాదిగ 30ఏండ్ల పోరాట సారధ్యంలో మాదిగ అమరవీరుల యాదిలో ఆశయాల దారిలో శ్రమిస్తామని అశ్రునయనాలతో అమరవీరులకు నివాళులర్పించామన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పిఎస్ మాజీ జిల్లా నాయకులు పందుల మల్లేష్, గుర్రాల పరమేష్, మాజీ సర్పంచ్ పందుల నరసింహ, పందుల అశోక్, పందుల నరసింహ, ఎంజెఎఫ్ జిల్లా అధ్యక్షుడు జీడిమెట్ల రవీందర్, దుబ్బ విజయభాస్కర్, ఎమ్మార్పిఎస్ మండల నాయకులు పోలె వెంకటేశం, బోయపర్తి యాదయ్య, దుబ్బ రవి, పందుల రాజేష్, ఏర్పుల క్రాంతి కుమార్, జీడిమడ్ల సునీల్ సులేమాన్, పందుల వెంకన్న, దుబ్బ ప్రభాకర్, దుబ్బ అనిల్, అనుబంధ సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కొత్తపాటి సతీష్ పుట్టినరోజు వేడుకలు

**చండూరు,2మార్చి,ప్రభాతవార్త:** చండూరు బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు కొత్తపాటి సతీష్ పుట్టినరోజు వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఆయనను శాలువాతో సన్మానించి ఆయన చిత్రపటాన్ని బహుకరించారు. ఈ కార్య క్రమంలో మాజీ ఎంపిపి తోకల వెంకన్న ముదిరాజ్, లైన్స్‌క్లబ్ పట్టణ అధ్యక్షుడు సంగు జానయ్య, సిపిఐ మండల కార్యదర్శి నలపరాజు సతీష్, ఆరవ వార్డు అధ్యక్షులు పున్న సైదులు, మాదగోని స్వామి, రాపోలు జగదీష్, ఏనుగు వెంకట్‌రెడ్డి, లవకుమార్, ఇడికోజు నాగరాజు, బల్గూరి రమేష్, తదితరులు పాల్గొన్నారు.



# బహుజన మహాసభ ఆధ్వర్యంలో పుస్తకాన్ని ఆవిష్కరించిన గాజుల శ్రీనివాస్



*నకిరేకల్ ప్రభాతవార్త మార్చి 2*

ఆదివారం నకిరేకల్ హై స్కూల్ ఆడిటోరియంలో బహుజన మహాసభ ఆధ్వర్యంలో శెట్టిపల్లి కాశీరాం అధ్యక్షతన ఇండియాలో ఇప్పుడు ఏమి చేయాలి అనే పుస్తకాన్ని ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి విచ్చేసిన బహుజన కార్మిక సంఘాల తీనీగిగే రాష్ట్ర కార్యదర్శి గాజుల శ్రీనివాస్ మాట్లాడుతూ గతంలో కామ్రేడ్ మారోజు వీరన్న ద్వారా వచ్చిన ఇండియాలో ఏం చేయాలి అనే పుస్తకానికి కొనసాగింపుగానే ఈ పుస్తకమును బహుజన పొలిటికల్ సెంటర్ కోఆర్డినేటర్ సాధు మాల్యాద్రి గారు తీసుకువచ్చినారని, ఇండియాలో విప్లవ విజయవంతం కావాలంటే కులవర్గ పోరాటాలు జమిలిగా జరిగి కుల వర్గ నిర్మూలన జరిగితేనే ఇండియా పరిస్థితులకు అనుకూలంగా విప్లవం విజయవంతం అవుతుందని ఆనాడు కామ్రేడ్ మారోజు వీరన్న ఆ పుస్తకాన్ని తీసుకువచ్చినాడని ఈనాడు ఈ దేశంలో ప్రజలందరికీ సామాజిక న్యాయమా అంది అందరికీ సకల రంగాలలో సమాన వాటా దక్కాలంటే ఏం చేయాలని మాల్యాద్రి ఈ పుస్తకాన్ని తీసుకువచ్చినారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాంద్ర మల్లయ్య యాదవ్ యాదవ హక్కుల పోరాట సమితి రాష్ట్ర కన్వీనర్ బొల్లి కొండ లింగయ్య .బీసీపీ జిల్లా నాయకులు నారబోయిన వెంకట యాదవ్ బి.ఎం .ఎస్ రాష్ట్ర నాయకులు అక్కనపల్లి వీరస్వామి మానవ హక్కుల వేదిక జిల్లా అధ్యక్షులు అంబటి చిరంజీవి న్యూ డెమోక్రసీ డివిజన్ కార్యదర్శి గజ్జి రవి పుట్ట సత్తయ్య ఏఐకేఎంఎస్ నాయకులు నల్ల చక్రపాణి టీఎస్ యుటిఎఫ్ నాయకులు సాదుల నరసయ్య మూసి మాజీ చైర్మన్ వంటపాక అంబేద్కర్ దళిత ప్రతినిధి తిరుగుడు రవి యాదవ్ అఖిల భారత యాదవ సంఘం రాష్ట్ర అధ్యక్షులు చెరుకు వెంకటాద్రి ఎమ్మార్పీఎస్ నాయకులు యాతాకుల శేఖర్ టీఎంఎస్ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్సర్ వెంకటేశ్వర్లు కవి పుణ్యమూర్తి లింగయ్య యాదవ సంఘం నకిరేకల్ శెట్టిపల్లి శశికళ, తేజోమయి బి ఎం ఎస్ మహిళా సంఘం నాయకులు ఆదిమల్ల శ్రీను, వంటపాక వెంకన్న, ఆశీర్వాదం ఎమ్మార్పీఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు




## మోహన్ రెడ్డిని పరామర్శించిన మండలి చైర్మన్

*చిట్యాల, మార్చి 2, ప్రభాతవార్త*



కాంగ్రెస్ పార్టీ నాయకుడు నర్రా మోహన్ రెడ్డి అనారోగ్యం కారణంగా ఎల్ బి నగర్ కామినేని హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు. నేడు తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, తెలంగాణ డైరీ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి కామినేని హాస్పిటల్ కి వెళ్లి నర్రా మోహన్ రెడ్డిని పరామర్శించారు.

## మోతయ్య మృతదేహానికి దైద రవీందర్ నివాళి

*చిట్యాల రూరల్, మార్చ్ 02, ప్రభాతవార్త :*



చిట్యాల మండలంలోని ఆరెగూడెం గ్రామానికి చెందిన మాజీ ఉప సర్పంచ్ నాగంపల్లి మోతయ్య అనారోగ్యంతో మృతిచెందాడు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు దైద రవీందర్ పార్టీ నాయకులతో కలిసి ఆగ్రామంలోని మృతుడి నివాసానికి వెళ్లి మోతయ్య మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట మాజీ సర్పంచ్ కందిమళ్ల శిశుపాల్ రెడ్డి నాయకులు నాగంపల్లి శ్యాంసుందర్, నాగంపల్లి కిషోర్, శ్రవణ్ కుమార్, బెల్లంగడ్డ రాంరెడ్డి, కొత్తపల్లి రవి, నీలకంఠం లింగస్వామి, నీలకంఠం నరేష్, శ్రీనివాసులు, సింది రమేష్, మోటె పవన్,శ్రీను, అంజయ్య, రాచమల్ల జానయ్య,సప్పిడి నర్సిరెడ్డి, దశరథ, రాజు, అరూరి రాములు, కొలను సత్తిరెడ్డి, మురాల ధనుంజయ, మూరాల లింగస్వామి తదితరులు పాల్గొన్నారు

## మోతయ్య మృతదేహానికి వేముల పుష్ప ఘన నివాళి

*చిట్యాల రూరల్, మార్చ్ 02, ప్రభాతవార్త :*



చిట్యాల మండలంలోని ఆరెగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు నాగంపల్లి కిషోర్ కుమార్ తండ్రి నాగంపల్లి మోత్తయ్య అనారోగ్యంతో మృతి చెందాడు. ఆదివారం విషయం తెలుసు కున్న నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం సతీమణి వేముల పుష్ప ఆగ్రామంలోని మృతుడి నివాసానికి వెళ్లి మోతయ్య మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. మృతుడి కుమారుడు కిషోర్ కుమార్ తోపాటు కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. నివాళులర్పించిన వారిలో వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ క్నాట వెంకటేశం, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీ నరసింహ, రైతు సంఘం నాయకులు అద్దెల లింగారెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కోనేటి యాదగిరి నాయకులు లడే రాములు, ఎరుపు నరసింహ, సాగర్ల నాగరాజు తదితరులు ఉన్నారు.

# సేవా తత్పరునికి ఘన సన్మానం


*నార్కట్‌పల్లి,ప్రభాతవార్త మార్చి 2*



సమాజంలో బరువుగా భావించి దూరం పెడుతున్న వయోవృద్ధులను చేరదీసి ఆదరించి నిరంతరం వారికి ఆదరణగా నిలిచి సేవలందించడంతో పాటు, ప్రసిద్ధ శైవ క్షేత్రమైన చెర్వుగట్టు శ్రీశ్రీ పార్వతీ జడల రామ లింగేశ్వర స్వామి దేవాలయానికి వచ్చే భక్తుల కొరకు వసతి అన్నదానం సదు పాయాలను ఏర్పాటు చేసి సమాజంలోని అన్ని వర్గాలతో పాటు ఆర్య వైశ్యులకు నిత్యం సేవలందిస్తున్న చెర్వుగట్టు శ్రీశ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి ఆర్యవైశ్య నిత్యాన్నదానసత్రం మరియు వృద్ధాశ్రమం ట్రస్ట్ అధ్యక్షుడు రంగ శేఖర్ జన్మదినం సందర్భంగా ఆయనను మండల ఆర్యవైశ్యులు ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఆదివారం సత్రంలో ఏర్పాటు చేసిన ఆయన జన్మదని వేడుకలకు పెద్దఎత్తున మండల ఆర్యవైశ్యులు సత్రానికి తరలి వెళ్ళి శేఖర్ సేవలను కొనియాడుతూ కేక్ కట్ చేయించి , పుష్పగుచ్ఛాలను అందించి శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.చెర్వుగట్టులో యల్లారెడ్డిగూడెం ఆర్చివద్ద ఆర్యవైశ్య నిత్యాన్నదాన సత్రంతో పాటు వయో వృద్ధులకు ట్రస్ట్‌ను ఏర్పాటు చేసి వృద్ధాశ్రమం ఏర్పాటు చేయడం అభినందనీయమని,ఈ కార్యక్రమం అమలు చేయడంతో నార్కట్‌పల్లి మండలంతో పాటు జిల్లా వ్యాప్తంగాప్రశంసలు పొందు తున్నారని మండల ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు పాల్వాయి భాస్కర్‌రావు ప్రశంసించారు. అనంతరం వృద్ధాశ్రమంలో ఉన్న వారందరికీ మిఠాయిలు, నూతన వస్త్రాలు, పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సత్రం గౌరవ అధ్యక్షులు మీలా సోమయ్య, మండల అధ్యక్షుడు పాల్వాయి భాస్కర్‌రావు, దోసపాటి విష్ణుమూర్తి, బండారు రాంబాబు, పసునూరి శ్రీనివాస్,రంగ సాయి, పృధ్వి,నల్లగొండ శ్రీనివాస్,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## శివాలయంలో సివిల్ కోర్టు జడ్జి పూజా కార్యక్రమాలు

*హాలియా, ప్రభాతవార్త, మార్చి 2:*



నాగర్ కర్నూల్ ప్రిన్సిపల్ సివిల్ కోర్టు జడ్జి ఎలికంటి గంగావతి కుమారుడు దేవాన్ష్ జన్మదిన సందర్భంగా హాలియాలోని శ్రీ శ్రీ శ్రీ పార్వతి సమేత జడల రామలింగేశ్వర స్వామి కి ప్రత్యేక పూజలు నిర్వ హించారు. ఈ సందర్భంగా వేద బ్రాహ్మణుల చేత ఆశీర్వాదం తీసుకొని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం వారిని దేవస్థాన అధ్యక్షులు చేరుపల్లి ముత్యాలు శాలువాలతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన కార్యవర్గ సభ్యులు పిల్లి తిరు పతయ్య, అంకి శెట్టి రమేష్, గంగావతి కుటుంబ సభ్యులు ఎలికంటి రామ చంద్రయ్య, విజయలక్ష్మి , బాలకృష్ణ, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణమ్మకు హారతులిచ్చి స్వాగతం పలికిన వేళ

*నార్కట్‌పల్లి,ప్రభాతవార్త మార్చి 2*

తమ కడుపులు నింపేందుకు ఉప్పొంగుతూ గ్రామంలోకి ప్రవేశించిన కృష్ణమ్మ కు హారతులిచ్చి ప్రత్యేక పూజలు చేసి స్వాగతం పలికి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు గ్రామస్థులు.మండలంలోని బ్రాహ్మణ వెల్లంల ఉదయ సముద్రం ప్రాజెక్టు నుండి కొండపాకగూడెం చెరువులోకి వస్తున్న కృష్ణ జలాలకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య గ్రామస్థులతో కలిసి హారతి ఇచ్చి ప్రత్యేక పూజలు చేసి స్వాగతం పలికారు.రాష్ట్ర ప్రభుత్వం రైతుల అభివృద్ధికి కట్టుబడి ఉందని, వారికి అన్ని విధాలుగా అండగా ఉంటుందని ఈ సందర్భంగా ఆయన అన్నారు.కార్యక్రమంలో కొండపాక గూడెం రైతులు, గ్రామ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఎంజీయూ స్టాఫ్ క్వార్టర్స్ ప్రారంభించిన ఉపకులపతి ఆచార్య కాజా అల్తాఫ్ హుస్సేన్

*నార్కట్‌పల్లి,ప్రభాతవార్త మార్చి 2*

మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం అధ్యాపకుల గృహ సముదాయాన్ని ఉపకులపతి ఆచార్య కాజా అల్తాఫ్ హుస్సేన్ అధికారులతో కలిసి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధ్యాపకులు నిత్యం అందుబాటులో ఉండడం ద్వారా విద్యార్థులకు మెరుగైన సేవలతో పాటు నాణ్యమైన పరిశోధనలకు అవకాశం ఉంటుందన్నారు. ఎంజియూ సైతం ఐఐటి తరహా రెసిడెన్షియల్ క్యాంపస్ గా రూపు దాల్చడానికి ఇదొక ముందడుగుగా దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య అలువాల రవి, ఆచార్య ఆకుల రవి, డా శ్రీదేవి, ఆచార్య కొప్పుల అంజిరెడ్డి, డా వై ప్రశాంతి, డా ఉపేందర్ రెడ్డి, డా మద్దిలేటి, ఇంజనీర్ శైలజ తదితర అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.



# నిబంధనల మేరకు బియ్యం ఎగుమతి చేయాలి: జిల్లా కలెక్టర్

**హాలియా, ప్రభాతవార్త, మార్చి 2:**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పిలిపిన్స్ దేశంతో ఏర్పాటు చేసుకున్న నిబంధనల మేరకు బియ్యం తయారు చేసి ఎగుమతి చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. ఆదివారం హాలియాలోని వజ్రతేజ రైస్ క్లస్టర్స్ ప్రైవేట్ లిమిటెడ్ ను పిలిపిన్స్ దేశ బియ్యం క్వాలిటీ అధికారులతో కలిసి బియ్యం నాణ్యతను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ నల్లగొండ జిల్లా నుంచి సుమారు 1000 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని ఎగుమతి చేసేందుకు కమిషనర్ ఆదేశించారని కావున సదరు మిల్లర్ వేగవంతంగా ఎగుమతి చేయాలని సూచించారు. వారి వెంట అడిషనల్ కలెక్టర్ జె. శ్రీనివాస్, డిఎం హరీష్, వజ్రతేజ ఎండి చిట్టిపోలు యాదగిరి, హాలియా మిల్లర్స్ జనరల్ సెక్రెటరీ పేలపూడి బాలకృష్ణ, తహసిల్దార్ రఘు, డిటిసిఎస్ ముక్తార్, మిల్లు డైరెక్టర్లు చిట్టిపోలు వెంకటేశ్వర్లు, కుకడపు రమేష్, చిట్టిపోలు



రంజిత్, కొత్త సుదర్శన్, అసోసియేషన్ మేనేజర్ చిత్తనూరి పవన్ కుమార్ తదితరులు ఉన్నారు.

# కన్నుల పండుగ గంగ భవాని బోనాలు

**డిండి మార్చి 2 ప్రభాతవార్త**



మండల కేంద్రమైన డిండిలో ఆదివారం శివపార్వతుల గంగాభవాని బోనాల పండుగను కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున భక్తులు అమ్మవారికి నైవేద్యంతో కూడిన బోనాలను ఊరేగింపుగా వెళ్లి సమర్పించారు. ఈ సందర్భంగా బొడ్రాయి వద్ద ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం మహిళలు, భక్తులు ఆటపాటలతో గంగాభవాని ఆలయానికి వెళ్లి నైవేద్యం సమర్పించి తమ మొక్కలను తీర్చుకున్నారు. తొలుత దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్ శివపార్వతుల



గంగాభవాని ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు ఎమ్మెల్యే బాలు నాయక్ ను ఘనంగా సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి తన వంతు సహాయ,సహకారాలను అందిస్తానని హామీ ఇచ్చారు. ఆయా కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొంతినేని వేంకటేశ్వరరావు, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు పొలం శ్రీను, డిండి మత్స్య సొసైటీ చైర్మన్, మండల కాంగ్రెస్ నాయకులు మేకల కాశన్న, కాంగ్రెస్ పార్టీ నాయకులు సిరాజ్ ఖాన్, కాంగ్రెసు పార్టీ మండల యువజన అధ్యక్షులు గడ్డమీది సాయి, పార్టీ నాయకులు పోలం లక్ష్మణ్,వావిళ్ళ సాలయ్యా, గుర్రం రాములు, పొలం వెంకటేశ్, గొడుగు తిరుపతయ్యా, ఈశ్వరయ్యా, కరుణాకర్, సుధాకర్, మల్లేష్, శ్రీను, గుడి రాములు బల్మూరి రాజు,ఎడ్ల పెద్ద మల్లయ్యా, తవిటి సుధాకర్, శ్రీశైలం, తీజ్, కిన్నెర హరికృష్ణ, బల్మూరి వెంకటయ్యా, పొలం సురేష్, సైదులు, మల్లేష్, కటికర్ల కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# వేసవిలో తాగునీటి సమస్యలేకుండా చర్యలు తీసుకోవాలి

...కలెక్టర్ ఇలా త్రిపాఠి



**చండూరు,2మార్చి,ప్రభాతవార్త:**
ఈ వేసవిలో ప్రజలకు తాగునీటికి ఎలాంటి కొరత రాకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. ఆదివారం ఆమె చండూరు మున్సిపల్ కార్యాలయంలో చండూరు మున్సిపాలిటీ, చండూరు గ్రామీణ ప్రాంతంలో తాగునీటి సరఫరాపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. చండూరు మున్సిపాలిటీతోపాటు గ్రామ పంచాయతీలలో జనాభా ఆధారంగా తాగునీటిని ఇవ్వాలని ,ఎక్కడైనా మిషన్ భగీరథ తాగునీటి వనరులు,బోర్లు చెడిపోయి ఉన్నట్లయితే వాటిని గుర్తించి మరమ్మత్తులకు కార్యాచరణ ప్రణాళిక సమర్పించాలని ,అలాగే పైప్‌లైన్ లీకేజీని అరికట్టి తాగునీరు అందించాలని ఆదేశించారు. మిషన్



భగీరథ తాగునీటిని కేవలం తాగేందుకు మాత్రమే వినియోగించుకోవాలని ,ఇతర అవసరాలకు వాటికి వాడవద్దని తెలిపారు.తాగునీటి విషయంలో అధికారులు ,సిబ్బంది అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆమె హెచ్చరించారు.ఈ వేసవిలో ప్రజలు తాగునీటి ఇబ్బందులకు గురికాకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అన్నారు. అనంతరం మున్సిపల్ పరిధిలో 9వ వార్డులో ఉన్న జిఎస్ఎల్ఆర్‌ను పరిశీలించారు.అదేవిదంగా 7వ వార్డులో నిర్మాణంలో ఉన్న ఓహెచ్ఎస్ఆర్‌ను తనిఖీ చేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్,చండూరు ఆర్డీవో శ్రీదేవి,మున్సిపాలిటీ కమీషనర్ మున్వర్ అలీ,పబ్లిక్ హెల్త్ డిఈ మనోహర,ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ పూజిత, పంచాయతీ రాజ్ ఈఈ ,ఎంపిడివో రామిరెడ్డి, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ జెడ్పిటిసి బలరామ్

**కట్టంగూర్, మార్చి 2, ప్రభాతవార్త**
కట్టంగూరు పట్టణ కేంద్రానికి చెందిన సుంకరబోయిన గంగాధర్ యాదవ్ ధనమ్మల కుమార్తె స్వాతి వెంకట్ రాజుల వివాహానికి కట్టంగూర్ మాజీ జెడ్పిటిసి తరాల బలరామ్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. స్థానిక ఫంక్షన్ హాల్ లో జరిగిన ఈ వివాహ వేడుకలకు మండలంలోని వివిధ పార్టీల నాయకులు, పలువురు వ్యాపారులు, బంధుమిత్రులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.



## నల్లగొండ వార్త

# మాజీ స్పీకర్ శ్రీపాదరావు సేవలు చిరస్మరణీయం

**కట్టంగూర్, మార్చి 2, ప్రభాతవార్త**



కట్టంగూర్ మండల పరిషత్ కార్యాలయంలో మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు 88వ జయంతి కార్యక్రమాన్ని ఇన్చార్జ్ ఎంపీఓ చింతమల్ల చలపతి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 199195 కాలంలో శాసనసభ స్పీకర్ గా పనిచేసినప్పటి సేవలను కొనియాడారు. ప్రజా సమస్యల పరిష్కారంలో వారి చిత్తశుద్ధిని పొగుడుతూ, తెలంగాణ రాష్ట్రం అధికారికంగా జయంతి నిర్వహించడం ఆనందంగా ఉందని తెలిపారు. మొదటగా శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాల వేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ సిరిగిరి కుమార్ రెడ్డి, ఐటిపాముల పంచాయతీ కార్యదర్శి గాలేంక అనిల్, కంప్యూటర్ ఆపరేటర్లు గోవిందరాజు, లక్ష్మణ్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధికి సకాలంలో పన్నులు చెల్లించాలి : ఎంపిఓ

**కట్టంగూర్ మార్చి 2, ప్రభాతవార్త**



గ్రామాలకు సమగ్ర అభివృద్ధి కొరకు ప్రజలు, వ్యాపారస్తులు సకాలంలో తమ పన్నులను చెల్లించాలని మండల పంచాయతీ అధికారి చింతమల్ల చలపతి పేర్కొన్నారు. ఆదివారం స్థానిక గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఇంటింటి పన్నుల వసూళ్ల కార్యక్రమాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఇంటి యజమానులు, వ్యాపారస్తులతో మాట్లాడుతూ ఆయా గ్రామాల అభివృద్ధి కొరకు గ్రామంలోని నివసిస్తున్న ప్రజలు తమ ఇంటి పన్నులను, నల్లా పనులను, వాణిజ్య పన్నులను సకాలంలో చెల్లించి గ్రామ అభివృద్ధికి దోహదపడాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కట్టంగూర్ పంచాయతీ బిల్ కలెక్టర్లు చిత్తలూరి జానకి రాములు, కాపుగంటి శ్రీనివాస్, ఎలగందుల బాలచందర్ తదితరులు పాల్గొన్నారు.

# విగ్రహ ప్రతిష్ఠకు ముహూర్తం ఖరారు

**నార్కట్‌పల్లి,ప్రభాతవార్త మార్చి 2** నార్కట్‌పల్లి మండల కేంద్రంలో తలపెట్టిన గ్రామ దేవతల ఆలయాల పున:నిర్మాణాల కార్యక్రమంలో భాంగా గ్రామ దేవతల ఆలయాల్లో విగ్ర ప్రతిష్టల ముహూర్తం తేదీని ఖరారు చేశారు.ఆదివారం నీర్లంల అయ్యగారి చేతుల మీదుగా ముహూర్తాన్ని కమిటి సభ్యులు మరియు గ్రామస్తుల సమక్షంలో ఖరారు చేశారు.మే మూడు నాలుగు ఐదు తేదీలలో విగ్రహాల ప్రతిష్ఠ చేయనున్నారు.ఆధ్వర్యంలో



# ఉత్సాహభరితంగా ఉమ్మడి రాష్ట్ర స్థాయి ఎద్దుల పందెములు

## ఉత్కంఠభరితంగా కబడ్డీ పోటీలు

మేళ్లచెరువు మార్చి 2 ప్రభాతవార్త

స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభు లింగేశ్వరస్వామివారి కళ్యాణ బ్రహోత్సవ తిరునాళ్ల జాతర కార్యక్రమాల్లో భాగంగా తెలుగు రాష్ట్రాల ఉమ్మడి రాష్ట్ర స్థాయి ఎద్దుల పందెములు ఉత్సాహభరితంగా కొనసాగుతున్నాయి. జూనియర్ విభాగంలో హైద్రాబాద్‌కు చెందిన డాక్టర్ రోహన్‌బాబు ఒంగోలు గిత్తలు ప్రథమబహుమతిని సాధించాయి. కడప జిల్లా ప్రొద్దుటూరు మండలం కల్లూరు గ్రామానికి చెందిన పెరుమాళ్ల శివకృష్ణయాదవ్ కోడె గిత్తలు ద్వితీయ బహుమతిని సాధించాయి. హైద్రాబాద్‌కు చెందిన డాక్టర్ రోహన్‌బాబు మరొక కోడె గిత్తల జత తృతీయ బహుమతిని సాధించాయి. సబ్ జూనియర్ విభాగంలో ప్రకాశం జిల్లా నాగులపాడు మండలం మద్దిరాల గ్రామానికి చెందిన పుచ్చకాయల శేషాద్రిచౌదరి కోడె గిత్తలు ప్రథమ బహుమతిని సాధించాయి. హైద్రాబాద్‌కు చెందిన ప్రతీక రామకృష్ణకు చెందిన కోడె గిత్తలు ద్వితీయ బహుమతిని సాధించాయి. ఎన్‌టిఆర్ కృష్ణా జిల్లా పెనమలూరు మండలం పెదపులిపాక గ్రామానికి చెందిన గరికపాటి శ్రీధర్‌రావు కోడెలు మూడవ బహుమతిని సాధించాయి. ఇప్పటికీ ఆరు విభాగాల ఎద్దుల పందేలు పూర్తి కాగా ఇంకా మూడు విభాగాల ఎద్దుల పందేలు ఉత్సా హభరితంగా కొనసాగుతున్నాయి. ఉమ్మడి రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలు ఉత ్క ంఠభరితంగా కొన సాగు తున్నా యి. సాంఘిక, జానపద, సత్య హరిశ్చంద్ర, పలా ్నటియుద్ధం నాటక ాము లు



భక్తులందరినీ ఆకటు ్టకున్నాయి. కోలాట ప్రదర్శనపోటీలు ఉ సాగు తున్నాయి. ఈ కార్యక్రమాల్లో తహసిల్దార్ పోలేని జ్యోతి,ఎంపిడివో ఖాజా అజ్గర్‌అలీ,ఎస్ఐ పరమేష్,ఎంపివో మహ్మద్ అబ్దుల్ ఫరీద్,ఆలయ చైర్మన్ చాగంరెడ్డి శంభిరెడ్డి,కార్యనిర్వహణ అధికారి గుజ్జుల కొండారెడ్డి,కాకునూరు భాస్కర్‌రెడ్డి,శెట్టి రామచంద్రరావు,ఇరిగెల రామకృష్ణారెడ్డి,ముడెం వెంకటరెడ్డి,శ్రీనివాసరెడ్డి,వెంకటరాంరెడ్డి,బోగాల కొండారెడ్డి,గజ్జల శంకర్రెడ్డి,కాకునూరు వెంకటరెడ్డితోపాటు గ్రామ పెద్దలు,ధర్మకర్తలు,జాతర కమిటీలసభ్యులు,భారీ సంఖ్యలో రైతు కుటుంబాలు,భక్తులు, ప్రజలు పాల్గొన్నారు.

# దుద్దిల్ల శ్రీపాదరావు సేవలు చిరస్మరణీయం

## జిల్లా కలెక్టర్ ఎం .హనుమంతరావు

భువనగిరి, మార్చి 2 ప్రభాతవార్త



:ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడిన వ్యక్తి దుద్దిళ్ళ శ్రీపాదరావు అని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్నారు. ఆదివారం కలెక్టరేట్ సమావేశం మందిరం లో మాజీ శాసనసభ స్పీకర్ దుద్దిళ్ళ శ్రీపాదరావు 88వ జయంతి వేడుకల్లో జిల్లా కలెక్టర్, రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి, తో కలసి పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతూ శాసనసభ్యులుగా, శాసనసభ స్పీకర్ గా ఆయన అందించిన సేవలు మరువలేనివని అన్నారు. ముఖ్యంగా 1964 నుంచి 1999 వరకు ప్రజల అభ్యున్నతికి ఎనలేని కృషి చేశారని ఈ సందర్భంగా ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ లోని వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పంటల మద్దతు ధర, ఉత్పత్తి ఖర్చుల నియంత్రణ చట్టం చేయాలి

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)




పంటలకు మద్దతు ధర, ఉత్పత్తి ఖర్చుల నియంత్రణ చట్టం చెయ్యాలని, రైతాంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మార్చి 5న సూర్యాపేట కలెక్టరేట్ ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయాలని సంయుక్త కిసాన్ మోర్చా( ఎస్ కే యం) జిల్లా కన్వీనర్ లు మల్లు నాగార్జున రెడ్డి, మందారి డేవిడ్ కుమార్, వరికుప్పల వెంకన్న అన్నారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మల్లు వెంకట నరసింహ రెడ్డి భవన్ లో సంయుక్త కిసాన్ మోర్చా సమావేశంలో వారు మాట్లాడుతూమద్దతు ధర నూటికి 70 శాతం ప్రజలు వ్యవసాయ రంగంపై ఆధారపడి ప్రజలు జీవిస్తున్నప్పటికీ, వ్యవసాయ ఉత్పత్తులతో మనిషి బ్రతుకుతున్నప్పటికీ పాలకులకు మాత్రం రైతులు వ్యవసాయం పట్టింపు లేదన్నారు. పైగా ఆరుగాలం కష్టం పండించిన పంటలను మార్కెట్లో దోచుకునే విధంగా, రైతుల భూములను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టే విధంగా చట్టాలను రూపొందించి తమ నైజాన్ని తేట తెల్లం చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. దేశీయ రైతుల వ్యవసాయానికి ప్రోత్సాహకాలు ప్రకటించకుండా కార్పొరేట్ వ్యవసాయాన్ని ప్రోత్సహించే విధంగా రాయితీలు సబ్సిడీలు మాఫీలు ఇస్తున్నారని ఈ క్రమంలో రైతులు ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయి ఆత్మహత్యలు చేసుకుంటూ రైతు కుటుంబాలు దిక్కులేని పరిస్థితిలోకి నెట్టి వేయబడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. 52 శాతం మందికి ఉపాధి అవకాశాలు కేవలం వ్యవసాయ రంగంలోని లభిస్తున్నాయని, ఈ స్థితిలో పాలకులు ఎన్నికల్లో రాజకీయ లబ్ధికోసం రైతులకు ఆశాజనకమైన హామీలిచ్చి అధికారంలోకి వచ్చాక అమలు చేయకుండా తాత్సారం చేస్తూ మోసం చేస్తున్నారని అందుకు ప్రత్యక్ష నిదర్శనమే రెండు లక్షల రుణమాఫీ రైతు భరోసా అన్నారు. ఆహార భద్రతకు ప్రమాదం ఏర్పడేలా ఎరువుల సబ్సిడీ తగ్గించి సేంద్రీయ వ్యవసాయాన్ని ప్రోత్సహించే విధంగా వ్యవసాయ ఉత్పత్తులను తగ్గించేలా కేంద్రం కుట్ర చేస్తుందని ఇప్పటికే ఆహార సంక్షోభం ఆకలి చావులలో ప్రపంచంలో 105 దేశంగా భారత్ ఉందని ఇలాంటి పరిస్థితుల్లో ఉపాధి కల్పనకు కృషి చేయాల్సిన కేంద్రం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి కేవలం 86 వేల కోట్లు మాత్రమే కేటాయించి జాబ్ కార్డులను తగ్గిస్తుందని అన్నారు. ఇప్పటికైనా కేంద్ర బడ్జెట్ ను సవరించి వ్యవసాయ రంగానికి కనీసం ఐదు లక్షల 50 వేల కోట్ల రూపాయలను కేటాయించాలని డిమాండ్ చేశారు రాష్ట్ర ప్రభుత్వం 15 బడ్జెట్ వ్యవసాయ రంగానికి ఇవ్వాలని కోరారు. ఎన్నికల్లో చెప్పినట్లు రైతులకు ఇచ్చిన హామీల అమలుకు ప్రత్యేక నిధులు కేటాయించాలన్నారు వ్యవసాయ కూలీలకు 200 రోజుల పని దినాలు కల్పించి కూలి పెంచాలని కోరారు. రైతులకు వెంటనే పూర్తిస్థాయిలో రుణమాఫీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. సన్నధాన్యానికి క్వింటాకు500 రూపాయలు బోనస్ ఇస్తామని చెప్పిన ప్రభుత్వం నేటికీ అమలు చేయలేదని ఆరోపించారు. రైతులందరికీ రైతు భరోసా అమలు చేయాలని కోరారు. ఎస్సారెస్పీ నీటిని విడుదల చేసి తుంగతుర్తి,సూర్యాపేట, కోదాడ నియోజకవర్గ రైతాంగాన్ని కాపాడాలని కోరారు. రైతాంగ సమస్యలు పరిష్కరించాలని మార్చి 5న సూర్యాపేట కలెక్టరేట్ ముందు జరిగే ధర్నాకు రైతులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్ లు నల్లెడ మాధవరెడ్డి, మట్టిపల్లి సైదులు, దండ వెంకట్ రెడ్డి, కుసుకుంట్ల సైదులు పాల్గొన్నారు.

# ఘనంగా నరసింహుని నిత్య కళ్యాణం.

మఠంపల్లి. మార్చి 02 ప్రభాతవార్త:



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీ రాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీ లక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం ను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు . ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు ,అర్చనలు నిర్వహించారు . స్వామివారి కళ్యాణాన్ని తిలకించేందుకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణాన్ని తిలకించి తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త చెన్నూరి మట్టపల్లి రావు, విజయ్ కుమార్ ,ఆలయ కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు పద్మనాభచార్యులు, రామాచార్యులు, లక్ష్మీనరసింహమూర్తి, బద్రి నారాయణ చార్యులు, ఆలయ సిబ్బంది, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వైభవంగా వెంకటేశ్వర స్వామి రథోత్సవం

బీబీనగర్, మార్చి 2 ప్రభాతవార్త:

మండలంలోని రహీం ఖాన్ గూడ (అన్నవరం) గ్రామంలోని వెంకటేశ్వర స్వామి ఆలయం వేంచేసి ఉన్న పద్మావతి అలివేళ్ మంగ సమేత వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆదివారం రథోత్సవం కనుల పండుగగా ముందుకు సాగింది. ఒక కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. రథోత్సవ కార్యక్రమంలో చిన్న పెద్ద అనే తేడా లేకుండా స్వామివారు కొలువుతీరిన రథోత్సవాన్ని లాగడానికి పోటీపడ్డారు. రథోత్సవ కార్యక్రమం సందర్భంగా కళాకారుల ఆటపాటలతో ముందుకు సాగింది రథోత్సవాన్ని తిలకించేందుకు పెద్ద ఎత్తున భక్తులు తరలిరావడంతో ఆ గ్రామం కిటకిటలాడింది. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి ప్రణీత పింగల్ రెడ్డి దంపతులు, పోటోళ్ల శ్యామ్ గౌడ్ లు రథోత్సవ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులతో కలిసి రథం ను లాగారు. శివాలయం నిర్మాణం కోసం కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పొట్టోల శ్యామ్ గౌడ్ 51,116 రూపాయలను విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు గాదె కవిత నరేందర్ రెడ్డి, పంజాల శ్రీనివాస్ గౌడ్, ఉప్పలంచి శ్రీకాంత్, ,ఆలయ కమిటీ చైర్మన్ పంజాల విజయ్ కుమార్ గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు మక్తల శ్రీశైలం గౌడ్,గ్రామ మాజీ సర్పంచ్, మండల మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షులు మంచాల రవికుమార్, గన్నెబోయిన సత్యనారాయణ గౌడ్, ఆల్వా సత్తిరెడ్డి, మాజీ ఉపసర్పంచ్ జంగయ్య యాదవ్, రావుల నవీన్ కుమార్,పంజాల రామారావు గౌడ్, మంచాల వెంకటస్వామి, గడ్డం రవి, అల్వాల కాటమయ్య గౌడ్, ఎలిమినేటి శంకర్ రెడ్డి, మంచాల రాజేశ్వర్, మంచాల కుమార్, మంచాల రమేష్, పంజాల గణేష్, మంచాల నరహరి, మంచాల ప్రసాద్, మారబోయిన కృష్ణ, ఎట్టబోయిన మల్లేష్ యాదవ్, బద్దం మోహన్ రెడ్డి, గంగాధర్ ఉపేందర్, పంజాల అజయ్, మునుకుంట్ల హరీష్, మార బోయిన మధు, భాష బోయిన రాములు, మాజీ వార్డు సభ్యులు మంచాల చిట్టి, రావుల బాలయ్య, రావుల శేఖర్, మారబోయిన శంకు, మారబోయిన జంగయ్య గ్రామ పెద్దలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీసేందుకు ఉపయోగం

*మిర్యాలగూడ, మార్చి 2 ప్రభాతవార్త*




విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసేందుకు ఈ టాలెంట్ టెస్ట్‌లు ఎంతో ఉపయోగపడుతాయని ప్రధానోపాధ్యాయులు అలుగుబెల్లి కరుణాకర్‌రెడ్డి, యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు బక్కా శ్రీనివాస్‌చారిలు అన్నారు. అదివారం ఎస్ఎఫ్ఐ నల్లగొండస్థాయి టాలెంట్‌టెస్ట్ ప్రశ్నపత్రాలను స్థానిక బకాల్‌వాడి హైస్కూల్‌లో విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులు ప్రతిభ పరీక్షలనుసద్వినియోగం చేసుకోవాలని, విద్యార్థులు ఈ పోటీ ప్రపంచంలో నిలబడాలంటే విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి మంచి మార్కులతోపాసై ఉన్నత స్థానాలకు ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రవినాయక్, ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శిజగన్, సైదానాయక్,స్కూల్ డైరెక్టర్లు జయరాజు, శ్రీనివాస్‌రెడ్డి, యూటిఎఫ్ నాయకులు శివ, శ్రీను, శ్రీరామ్, ఎస్ఎఫ్ఐ



నాయకులు వీరన్న, ప్రసన్న, అకిల్, అనిల్, బన్నీ, రవి, కిరణ్, నరేష్, శివ, ప్రసాద్, గణేష్, సాయి, మహేష్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులు ప్రతిభ పరీక్షలను సద్వినియోగం చేసుకోవాలివిద్యార్థులు ప్రతిభ పరీక్షలను సద్వినియోగం చేసుకోవాలని మాజీ ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటి సభ్యుడు దీరావత్ శ్రీనునాయక్ అన్నారు.అదివారం ఎస్ఎఫ్ఐ నల్లగొండ జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్ ప్రశ్నపత్రాలను దామరచర్ల కేంద్రంలో విడుదల చేశారు. అనంతరం అయన మాట్లాడుతూపదో తరగతి విద్యార్థులు మొదటిసారిగా కామన్ పేపర్ పరీక్షలు రాసేందుకు సిద్ధమవుతున్న సమయంలో విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతనువెలికి తీసేందుకు ఈ పరీక్షలు ఎంతో ఉపయోగపడుతాయన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి వీరన్న, ఉపాధ్యాయులు సత్యనారాయణ, జాన్, శ్రీను, శంకర్, ఎస్ఎఫ్ఐ నాయకులు చరణ్, శంకర్,హుస్సేన్, సందీప్, భార్గవ్, రాజేందర్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.




## యోగాను ప్రతి ఒక్కరూ అదర్శంగా తీసుకోవాలి

### యోగ విజేతలకు అభినందనలు

*మిర్యాలగూడ, మార్చి 2 ప్రభాతవార్త*



తెలంగాణ యోగ ప్రచార సమితి అధ్వర్యంలో ఉమ్మడి నల్లగొండ జిల్లాస్థాయి సూర్యాపేట పట్టణంలోని బ్రహ్మణ మండపంలో నిర్వహించిన యోగాసన పోటీల్లో విజేతలను పలువురు అభినందించారు. అదివారం స్థానికంగా మిర్యాలగూడ యోగక్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు చీదళ్ల వెంకటేశ్వర్లు, కోల సైదులు గురూజీలుమాట్లాడుతూ నిత్యం యోగా చేయడంతో సంపూర్ణమైన అరోగ్యం లభిస్తుందని, అరోగ్యమే మనిషికి నిజమైన ఐశ్వర్యమన్నారు. యోగాను అంతర్జాయ స్థాయిలో నిలుపుతూ అందరికి అదర్శంగా మిర్యాలగూడ క్లబ్ పనిచేస్తుందన్నారు. ఈ పోటీల్లో యోగ సాధకులు గుడిపాటి కోటయ్యయాదవ్, కంచర్ల శ్రీనివాస్‌రెడ్డి, బీరవెల్లి సతీష్‌రెడ్డి, ఎన్.దుర్గాప్రసాద్, ఎం.అంజిరెడ్డిలు ప్రథమ, ద్వితీయ తృతీయ బహుమతులు సాధించడం పట్ల క్లబ్ సభ్యులు పడిమర్రి సురేష్, కర్నాటి శేఖర్, అలంపల్లి శ్రీనివాస్, బొగ్గరపు శ్రీనివాస్, నాగయ్య, లక్ష్మయ్య, రాచయ్య, శంకర్, స్వాతి అభినందించారు.

## జిల్లా బేస్‌బాల్ బాలికల జట్టుకు రాష్ట్రస్థాయిలో ద్వితీయస్థానం

*మిర్యాలగూడ, మార్చి 2 ప్రభాతవార్త*

సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలోని ఐటిసి గ్రౌండ్ నందు మూడు రోజులుగా సాగిన తెలంగాణ రాష్ట్రస్థాయి సబ్ జూనియర్‌బేస్‌బాల్ బాలబాలికల క్రీడా పోటీలు అదివారంతో ముగిశాయి. ఈ పోటీల్లో సూపర్ 8కి క్వాలిఫై అయిన క్రీడాకారులు సెమిఫైనల్లో మేడ్చల్ జిల్లాజట్టుపై 8.18 స్కోర్‌తో ఘన విజయం సాధించి ఫైనల్‌కు చేరుకున్నారు. ఫైనల్స్‌లో నిజామాబాద్ జిల్లా జట్టు విజయం సాధించగా నల్లగొండ జిల్లా జట్టు ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకుంది. విజేతలను, కోచ్ మేజర్స్ మౌనిక, మంజుల, శంకర్, వెంకటేష్‌లను బేస్‌బాల్‌అసోసియేషన్ తెలంగాణ ప్రధానకార్యదర్శి శ్వేత, ట్రెజరర్ చిన్నకృష్ణ, నల్లగొండ జిల్లా బేస్‌బాల్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు అమరావతి సైదులు, చిర్ర మల్లేష్‌యాదవ్‌లు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.

## మూసి చివరి ఆయకట్టు కు నీరందించాలని రైతుల ఆవేదన

*మాడుగులపల్లి, మార్చి 02 ప్రభాతవార్త*

వామ్తండలంలోని, మూసి చివరి ఆయకట్టు గ్రామలైన, చిరుమర్తి, పోరెడ్డి గూడెం, పాములపాడు, ఆగమోత్కూర్, కల్వల పాలెం రైతుల పొలాలకు నీరు అందక పోవడం వలన, చేతికొచ్చిన వందలాది ఎకరాల వరి పైరు పొట్ట దశలో నీళ్లు లేక ఎండి పోతుండడం తో మూసి కుడి కాలువ చివరి ఆయకట్టు పొలాలకు నీరు అందించెందుకు, అధికారులు చొరవ చూపాలని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇట్టి విషయం పై, మూసి (డీ ఈ ) చంద్ర శేఖర్ ను చరవాణిలో సంప్రదించగా ఆదివారం రాత్రి నుంచి విడతల వారిగా,వారం రోజుల పాటు నీటి విడుదల చేయడం జరుగుతుందని తెలిపారు.

## ముస్లిం సోదరులకు పవిత్ర రంజాన్ శుభాకాంక్షలు

*.మాడుగులపల్లి, మార్చి 02 ప్రభాతవార్త*



పవిత్ర రంజాన్ మాసం ప్రారంభోత్సవం సందర్భంగా మాడుగుల పల్లి మండలం లోని ముస్లిం సోదర,సోదరీమణులకు (బి ఆర్ ఎస్) భారత రాష్ట్ర సమితి మం డల అధ్యక్షులు పాలుట్ల బాబయ్య. రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు, రంజాన్ మాసంలో నిర్వహించే ఉపవాస దీక్షలు, దైవ ప్రార్థనలతో సామరస్యం, ఆనందం వెల్లి విరియాలని ఆయన ఆకాంక్షించారు. క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయికే రంజాన్ మాసం విశిష్టత అని పేర్కొన్నారు. సేవా దృక్పథానికి, సహనానికి ప్రతీకగా ఈ పండుగను జరుపుకోవడం సంతోషకరమని అన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో ప్రతీ కుటుంబంలో, సుఖ సంతోషాలతో ఉండాలని తెలిపారు.

## మహిళా దినోత్సవాన్ని విజయవంతం చేయాలి

### -జిల్లా అధ్యక్షురాలు పోలేబోయిన వరలక్ష్మి

*మిర్యాలగూడ, మార్చి 2 ప్రభాతవార్త*




అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మార్చి 8న ఐద్వా అధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్నకార్యక్రమాలను విజయవంతం చేయాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం(ఐద్వా) జిల్లా అధ్యక్ష, కార్యదర్శి పోలేబోయిన వరలక్ష్మి,పాలడుగు ప్రభావతిలు పిలుపునిచ్చారు. అదివారం స్థానికంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ మహిళలకు ఉచిత బస్సు మినహా హామీల అమలులో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. 2500ల అర్థికసాయం, కళ్యాణలక్ష్మి తులం బంగారం అందడం లేదనారు.మహిళలపై దాడులు దౌర్జన్యాల పరిష్కారం కొరకు మార్చి నెలలో సర్వేలు, రిలే నిరాహార దీక్షలు, ధర్నాలు చేయనున్నట్లు తెలిపారు. విద్య, వైద్యం అందించాలని, ధరలు నియంత్రించడంతో పాటు పట్టణ పేదలకు ఉపాధి హామీ అమలు పర్చాలన్నారు. సంక్షేమ పథకాల సాధనకు మహిళలు కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా నాయకురాలు అరుణ, బీబామ్మ, పూలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## హెల్పింగ్ హ్యాండ్స్ ఆధ్వర్యంలో విద్యార్థుల కు పరీక్షా ప్యాడ్ ల పంపిని

*.మాడుగులపల్లి, మార్చి 02 ప్రభాతవార్త*



మండల కేంద్రంలో ని, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెల్పింగ్ హ్యాండ్స్ పేరుతో 2000 సంవత్సరంలో అదే పాఠ శాల లో పదవ తరగతి చదివి న పూర్వ విద్యార్థులు, శనివారం నాడు పాఠశాల విద ్యార్థు లకు,దాదాపు వంద మంది విద్యా ర్థులకు పరీక్ష ప్యాడ్ లను అందచేశారు కార్యక్రమం లో, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటమ్మ, ఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి. హెల్పింగ్ హ్యాండ్స్,పూర్వ విద్యార్థులు తాంధార్ పల్లి నాగ రాజు, పుల్లెం ల శ్రీకర్, జర్నలిస్ట్ అశోక్ రెడ్డి, దర్శనం జానకయ్య, రెడమళ్ళ జానకయ్య, షేక్ అహమ్మద్ పాషా, మస్తాన్ అలీ, అనిల్, తదితరులున్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

*ఆత్మకూరు(ఎం) మార్చి 2 ప్రభాతవార్త:*

మండలంలోని పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన బండారు వెంకటమ్మ అనారోగ్యంతో ఆదివారం మృతి చెందింది.వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగడ సానుభూతి తెలియజేస్తు గ్రామ తాజా మాజీ సర్పంచ్ గనగాని మాధవి మల్లేశం గౌడ్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, కెహెచ్ఆర్ ఫౌండేషన్ అధినేత కొప్పుల హరిదీప్ రెడ్డి సహకారంతో రూ.10000 వేలు రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నాగుల యయాతి రాజు యాదవ్, తాజా మాజీ ఉప సర్పంచ్ ఎర్ర శోభ వెంకట్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నాగుల యాదగిరి యాదవ్, మాజీ ఉప సర్పంచ్ కోల ఐలయ్య గౌడ్, కడకంచి బీరయ్య, కోల రమేష్ గౌడ్, కన్నెబోయిన రాజు యాదవ్, ఎర్ర ఎలేందర్ రెడ్డి, కోల ముత్యం గౌడ్, తాళ్ల పెల్లి రాములు గౌడ్, కోల కృష్ణమూర్తి గౌడ్, మక్తాల శ్రీశైలం గౌడ్,మక్తల రమేష్ గౌడ్, ఎల్లబోయిన నర్సయ్య ముదిరాజ్, ఎల్లబోయిన యాదయ్య ముదిరాజ్, ఎల్లబోయిన ఎల్లయ్య ముదిరాజ్, కన్నబోయిన ఐలయ్య యాదవ్, ఇంద్రాల ఎల్లయ్య, ఏనుతల జాంగిర్ తదితరులు పాల్గొన్నారు.



# టోల్ రుసుము రద్దు చేసేంతవరకు ఉద్యమం

*నేరేడుచర్ల మార్చి 2 ప్రభాతవార్త*

జడ్చర్లభద్రాచలం జాతీయ రహదారిపై ఆలగడప గ్రామ శివారులో నూతనంగా ఏర్పాటుచేసిన టోల్ గేట్ వద్ద నేరేడుచర్ల పట్టణ మండల వాహనదారులకు టోల్ రుసుము రద్దు చేసేంతవరకు ఉద్యమం చేపడతామని ఆదివారం నేరేడుచర్లలో నిర్వహించిన అఖిలపక్ష సమావేశంలోనేతలుహెచ్చరించారు, 20 కిలోమీటర్ల పరిధిలోని వాహనదారులకు ప్రకటిస్తూ ఇటీవల ఆలగడప గ్రామ శివారులో ఏర్పాటుచేసిన టోల్ గేట్ వద్ద సుమారు కేవలం 4 కిలోమీటర్ల దూరంలో ఉన్న నేరేడుచర్ల పట్టణానికి చెందిన వాహన దారుల వద్ద వసూలు చేయడం వల్ల ప్రతినిత్యం తరచూ వైద్య విద్య తదితర నిత్యావసరాల కోసం మిర్యాలగూడ కు వెళ్లాల్సి వస్తుందని టోల్ రుసుము తో వాహనదారులకు అధిక భారం అవుతుందని, నేరేడుచర్ల ప్రజలు మిర్యాలగూడ పట్టణాన్ని కూడా స్థానికంగా భావించి ప్రతి చిన్న అవసరానికి ప్రతినిత్యం వెళ్లాల్సి వస్తుందని దీనిని గమనించి టోల్ రూసం వసూళ్ల నుండి మినహాయించాలని లేనిపక్షంలో ఈనెల 10వ తారీకు తర్వాత ఉద్యమంచేపడతామని అఖిలపక్ష నేతలు హెచ్చరించారు, ఈ విషయమై రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి కెప్టెన్ నలమాల ఉత్తమ్ కుమార్ రెడ్డి, జిల్లా



కలెక్టర్ తేజస్ నందన్ లాల్ పవర్, హుజూర్ నగర్ ఆర్ డి ఓ, నేరేడుచర్ల తహసిల్దార్, ఎస్ ఐ, మున్సిపల్ కమిషనర్, టోల్ గేట్ మేనేజర్ కు వినతి పత్రం పంపుతున్నట్లు పేర్కొన్నారు, ఈ సమావేశంలో అఖిలపక్ష పార్టీ ల నాయకులు కొణతం చిన్న వెంకటరెడ్డి, నూకల సందీప్ రెడ్డి, బచ్చలకూరి ప్రకాష్ ,దొండపాటి అప్పిరెడ్డి, నాగండ్ల శ్రీధర్ ,చిత్తలూరి పెద్ద సైదులు, ధూళిపాల ధనుంజయ నాయుడు, కొదమ గుండ్ల నగేష్, మర్రు శ్రీనివాసరావు, పొనుగోటి జంగారావు, సరికొప్పుల నాగేశ్వరరావు, కొణతం నాగిరెడ్డి, సంకలమద్దిసత్యనారాయణ రెడ్డి, ఇనపాల పిచ్చిరెడ్డి, నారపరాజు రాము, సామాజిక కార్యకర్త యారవ సురేష్, తదితరులు పాల్గొన్నారు

# బీసీలకు బీసీ బంధు అమలు చేయాలి

## హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధనుంజయ నాయుడు

*నేరేడుచర్ల మార్చి 2 ప్రభాతవార్త*

రాష్ట్ర ప్రభుత్వం మూడు లక్షల లోపు ఆదాయం ఉన్న బీసీలకు బీసీ బందు పథకం అమలు చేసి 10 లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేయాలని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాల ధనుంజయ నాయుడు కోరారు, ఆయన ఆదివారం నేరేడుచర్లలో మాట్లాడుతూ, రాష్ట్ర బడ్జెట్ లో బీసీలకు 20వేల కోట్ల రూపాయలు కేటాయించాలని కామారెడ్డి బీసీ డిక్లరేషన్లు సంవత్సరానికి 20వేల కోట్ల రూపాయలు బీసీల అభివృద్ధి కోసం ఖర్చు పెడతామని హామీ ఇచ్చి ఉన్నారని, కానీ గత బడ్జెట్లో కేవలం 9,700 కోట్ల రూపాయలు మాత్రమే కేటాయించారని అందులో కనీసం సగం కూడాఖర్చుచేయలేదనిఅన్నారు ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో ఒక్కొక్కటిగా



నెరవేరుస్తున్న విధానాన్ని అభినందిస్తున్నామని అలాగే కామారెడ్డి డిక్లరేషన్లో ఇచ్చిన అన్ని రకాల హామీలను అమలు చేయాలని కోరారు, అన్ని మండల కేంద్రాల లో చేతివృత్తుల వారైన కమ్మరి కుమ్మరి వడ్రంగి స్వర్ణకారులు నాయి బ్రాహ్మణులు రజకులు చేనేత కార్మికులకు 50 దుకాణాలతో కూడిన షాపింగ్ మాల్స్ ఏర్పాటు చేసి వృత్తి బజారులను ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు ఈ సమావేశంలోబీసీనాయకులుకొమర్రాజు వెంకట్, దూపాటి అనిల్, నక్క వెంకట్, ఎస్ కె పుల్లీ సాహెబ్ తదితరులు పాల్గొన్నారు

# ఉత్తమ క్లబ్ గా ఎంపికైన నేరేడుచర్ల లయన్స్ క్లబ్

*నేరేడుచర్ల మార్చి 2 ప్రభాతవార్త*

ఉత్తమ సేవలందించినందుకు నేరేడుచర్ల లయన్స్ క్లబ్ ఉత్తమ క్లబ్ గా ఎంపికైంది,ఆదివారం నల్లగొండలో జరిగినరీజియన్ మీట్ లో రీజియన్ చైర్మన్ సురేందర్ నేరేడుచర్ల లయన్స్ క్లబ్ విరివిగాచేసిన సేవలను గుర్తించి మొదటి స్థానాన్ని ప్రకటించారు, ఈ సందర్భంగా జిఎస్ టి మల్టిపుల్ కోఆర్డినేటర్ గోలి అమరేందర్ రెడ్డి మాజీ మల్టిపుల్ కౌన్సిల్ చైర్ పర్సన్ తీగలమోహన్ రావు డిస్ట్రిక్ట్ గవర్నర్ యారాల ప్రభాకర్ రెడ్డి వైస్ డిస్టిక్ గవర్నర్ టు కేవీ ప్రసాద్ జోన్ చైర్మన్ చల్లా ప్రభాకర్ రెడ్డి, డిస్టిక్ చైర్ పర్సన్ బట్టు మధు ఎడవల్లి సత్యనారాయణ రెడ్డి అందించిన సహకారాన్ని



ప్రశంసిస్తూ క్లబ్ ప్రెసిడెంట్ జిలకర రామస్వామిని అభినందించారు, భవిష్యత్తులో నేరేడుచర్ల లయన్స్ క్లబ్ అధికంగా మారుమూల ప్రాంతాలకు పేదలకు సేవలు అందించాలని కోరారు ఈ కార్యక్రమంలో ఎం జె ఎఫ్ లయన్ కట్టా శ్రీనివాస్ రెడ్డి క్లబ్ సభ్యులు రిటైర్డ్ ప్రధాన ఉపాధ్యాయులు చింతకుంట్ల పూర్ణ చంద్ర రెడ్డి చిత్రం విశ్వనాధ్ బసవ కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

# రైతుల పంటలకు చట్టబద్ధ కొనుగోలు ప్రకటించాలి

*హుజూర్ నగర్ టౌన్, మార్చి 2, ప్రభాతవార్త :*

రైతులు పండించిన పంటలకు ప్రభుత్వం నిర్ణీత మద్దతు ధర ప్రకటించి చట్టబద్ధంగా కొను గోలు చేయాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు కంభాల శ్రీనివాస్ అన్నారు. ఆదివారం హుజూ ర్ నగర్ పట్టణంలోని సిపిఐ పార్టీ కార్యాలయం అనుమాల లింగ య్య భవన్లో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం పట్టణ, మండల మహా సభలను అరుణ పతాకాన్ని ఆవిష్కరించి ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు అన్ని రకాల పంటల కు ఉత్పత్తి ఖర్చుకు 50 అదనంగా కలిపి మద్దతు ధరలను స్వామినాథన్ కమిషన్ సిఫారసు అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతులందరికీ రెండు లక్షల రుణమాఫీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. పంటల సాగుకు ముందుగానే రైతు భరో సా మొత్తాన్ని రైతుల ఖాతాలో జమ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్రంలో ఎంతోమంది రైతులకు 500 రూపా యలు పంట బోనస్ అందలేదని తక్షణమే అందించాలని ప్రభుత్వం డిమాండ్ చేశారు. కౌలు రైతుల రాష్ట్ర కార్యదర్శి కొప్పోజు సూర్యనారాయణ మాట్లాడుతూ కౌలు రైతుల్ని గుర్తించి అన్ని పథకాలను అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతు సంఘం మాజీ నాయకులు ఎల్లావుల రాములు మాట్లాడు తూ పంటల బీమా పథకాన్ని అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మహాసభ కు అధ్యక్ష వర్గంగా జక్కుల రమే ష్, పోనుగుపాటి వాసుదేవరావు వ్యవహరించారు. మహాసభకు ప్రారంభం ముందుగా అమరజీవి కామ్రేడ్ అతుల్ కుమార్ అంజన్ తో పాటు అమర రైతులకు ఒక్క నిమిషం పాటు మౌనం పాటించి వారికి నివాళులర్పించారు,ఈ కార్యక్రమంలో రైతు సంఘం సీనియర్ నాయకులు ఎం. వెంక టేశ్వర్లు, రైతు సంఘం నాయకు లు గుం డు వెంకటేశ్వర్లు,ఎల్లావు ల రమేష్, మామిడి నరసయ్య, కందుల వెంకటేశ్వర్లు, మామిడి వెంకయ్య, జక్కుల శ్రీనివాస్ ఎల్లావుల ఉమ,చెన్నగాని సైదు లు, జడ వెంకన్న, బత్తిని మల్లయ్య, కుడితొట్టి స్వామి సతదితరులు పాల్గొన్నారు.






# ఇంటర్ పరీక్షల్లో సమయం తగ్గించడం అమానుషం

*నేరేడుచర్ల మార్చి 2 ప్రభాతవార్త*



ఈనెల 5వ తేదీ నుండి ప్రారంభమయ్యేఇంటర్ పరీక్షల్లో సమయం 8:45 నిమిషాలకు కుదించి విద్యార్థులను తీవ్ర ఒత్తిడి గురి చేస్తున్నారని ఏఐఎస్ఎఫ్ జిల్లా కమిటీ సభ్యులు కొమ్మరాజు వెంకట్ అన్నారు, ఆయన ఆదివారం నేరేడుచర్ల లో ఏఐఎస్ఎఫ్ నాయకుడు వినయ్ తో కలిసి మాట్లాడుతూ విద్యార్థులు సమయభావానికి అందుకోలేక ఒత్తిడికి గురై మానసికంగా కృంగిపోతూ కన్నా తల్లిదండ్రుల కలను నెరవేర్చలేక ఎంతోమంది ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని అన్నారు, ప్రభుత్వం వెంటనే స్పందించి సమయ భావం పెంచాలని విద్యార్థుల భవిష్యత్తులో ఆటలు ఆడుకోకూడదని రవాణా వ్యవస్థ మరియు ట్రాఫిక్ సమస్యతో చాలామంది సమయానికి అందుకోలేకపోతున్నారు కావున ప్రభుత్వం వెంటనే స్పందించి 9:00 గంటల వరకు విద్యార్థులను అనుమతించాలని కోరారు

# ఒత్తిడి లేకుండా చక్కగా చదివి మంచి మార్కులు సాధించాలి

*హుజూర్ నగర్ టౌన్, మార్చి 2, ప్రభాతవార్త :*



రానున్న పదవ తరగతి పరీక్షల్లో ఒత్తిడి లేకుండా ప్రణాళికా బద్ధంగా చదివి మంచి మార్కులు సాధించి ఉన్నత చదువుల వైపుగా ముందుకు సాగాలని ఎమ్ డీ అర్ ఉన్నత పాఠశాల ఛైర్మన్ మేరెడ్డి దామోదర్ రెడ్డి అన్నారు. పట్టణంలోని ఎమ్ డీ అర్ పాఠశాల లో పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొని మేరెడ్డి దామోదర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్దులు చదువును కష్టంగా భావించకుండా బాధ్యత తో చదువుకొని భవిష్యత్ లో ఉన్న త స్థానాల కు ఎదగాలన్నారు. అనంతరం విద్యార్థులు నిర్వ హించిన పలు సాంస్క ృతిక, నృత్య ప్రదర్శనలు ఆహుతులను తల్లిదండ్రులను ఆకట్టుకు న్నాయి. ఈ కార్యక్రమంలో పాఠ శాల ప్రిన్సిపల్ నలభోలు భూపా ల్ రెడ్డి, ఎ ఒ.పింగళి నర్సిరెడ్డి ఉపాధ్యాయులు విద్యా ర్దులు పాల్గొన్నారు.

# త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం

*హుజూర్ నగర్ టౌన్, మార్చి 2, ప్రభాతవార్త:*



ఫాల్గుణ మాసం ప్రారంభ సందర్భంగా త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక కోదాడ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో యోగి ప్రబోధా నంద యోగ పీఠం స్థాపించిన ఆచార్య ప్రబోధా నంద యోగేశ్వర స్వామి 100 ఆధ్యాత్మిక రచన లను హుజూర్ నగర్ లోని ఎన్ జీ ఓ స్ కాలనీ లో ఇంటింటా పరిచయ కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఫాల్గుణ మాసం హోలీ పౌర్ణమి పండుగల పై అవగాహన కల్పించారు. అలాగే ప్రతి ఒక్కరూ త్రైత సిద్ధాంత భగవద్గీ తను చదవాలని కోరారు. ఈ కార్యక్రమంలో త్రైత సిద్ధాంతం ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక కోదాడ హుజూర్ నగర్ ప్రాంత కమిటీ అధ్యక్షుడు పోటు వెంకటేశ్వర్లు, సభ్యులు బుడ్డా సిరి, జాస్తి శివరామకృష్ణ ముత్తవ రపు శైలజ, వంగాల మహేష్, ధైద శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

# డలతో మానసిక ప్రశాంతత

*బీబీనగర్, మార్చ్ 2 ప్రభాతవార్త:*



అనునిత్యం వివిధ పనుల్లో నిమగ్నమై ఉండే యువతకు క్రీడలతో మానసిక ప్రశాంతత, శారీరక దృఢత్వాన్ని పొందవచ్చని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి, పంజాల రామాంజనేయులు గౌడ్, మాజీ లు ఎంపీటీసీ గోలి నరేందర్ రెడ్డి లు పేర్కొన్నారు. మండల కేంద్రంలో బీబీనగర్ ప్రీమియం లీగ్ సీజన్ 2 క్రికెట్ క్రీడా పోటీలను ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ యువత ప్రతి ఒక్కరు క్రీడలను ఆడుతూ మానసిక, శారీరక దృఢత్వాన్ని పొందాలని అన్నారు. ఇలాంటి క్రీడా పోటీలలోనే ప్రతి



ఒక్కరి ప్రతిభ కనబడుతుందని తెలిపారు. క్రీడలలో గెలుపోటములు సహజమని ప్రతి ఒక్కరూ క్రీడా స్ఫూర్తితో పోటీలో పాల్గొనాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి పంజాల వెంకటేశం గౌడ్, మండల మాజీ కో ఆప్షన్ సభ్యులు ఎండి అక్బర్, హోలీయ దాసరి సంఘం రాష్ట్ర అధ్యక్షులు టంటం జహంగీర్, నాయకులు పంజాల సురేష్ గౌడ్, గోలి సంతోష్ రెడ్డి, పంజాల శ్రీనివాస్ గౌడ్, మంగ లింగేశ్ , టంటం రఘు, భాస్కర్, పృధ్వి, ఆర్గనైజర్స్ పంజాల వేణు గౌడ్, రెండ్ల శ్రీనివాస్, పొట్ట నవీన్ కుమార్, గోల్కొండ భాస్కర్, పంజాల సందీప్ గౌడ్, ఉప్పలంచి,శ్రీకాంత్ ,దేవరుప్పల శ్రీధర్, ఎండి అస్లాం బాసిత్, గోలి భరత్ చంద్రారెడ్డి, కట్ట వినోద్, రాళ్ల బండి నర్సింగ్, గొలనుకొండ శ్యామ్, ఏం రాజు, నరేంద్ర దేవరపల్లి రంజిత్, గోస్కొండ మహేష్, పట్టణ మాజీ ప్రజా ప్రతినిధులు, గ్రామ పెద్దలు, యువజన నాయకులు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నారాయణ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎంపీపీ సుధాకర్ గౌడ్

*బీబీనగర్, మార్చ్ 2 ప్రభాతవార్త:*



మండలంలోని రాయరావుపేట గ్రామానికి చెందిన రొంపి లక్ష్మీన ారాయణ ఇటీవల మృతి చెందగా లక్ష్మీనారాయణ కుటుంబాన్ని ఆది వారం మాజీ ఎంపీపీ యర్కల సుధాకర్ గౌడ్ పరామర్శించారు. ఈ సం దర్భంగా లక్ష్మీనారాయణ కుటుం బాన్ని ఓదార్చి పదివేల ఆర్థిక సహా యాన్ని అందజేశారు. ఈ కా ర్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ బొర్ర సంతోష రమేష్, మాజీ వార్డు సభ్యులు యర్కల నాగరాజు, రొంపి ఆనంద్, బిఆర్ఎస్ గ్రామ శాఖ కార్యదర్శి రొంపి చిత్తారి, రొంపి నరసింహ్మా, రమేష్, బండారి బాబురావు, రొంపి బాలకృష్ణ, రాపోల్ రమేష్, బండారి కుమార్, రొంపి శ్రీనివాస్, వెంకటేష్, నరసింహ్మా,రాజయ్య, కర్నూల్ల కుమార్ బండారి మహేష్, భూపాల్, రొంపి రాములు, సదానందం, మహేష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారులకు తక్షణమే సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

*రామన్నపేట మార్చి 2 ప్రభాతవార్త*



తెలంగాణ ఉద్యమకారులకు తక్షణమే సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి ప్రతి తెలంగాణ ఉద్యమకారుడికి 250 చదరపు గజాల స్థలము 25 వేల రూపాయల పింఛన్ ఇవ్వాలని ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు జోగు అంజన్న, రాష్ట్ర మైనార్టీ సెల్ కన్వీనర్ ఎస్.కె చాంద్ లు కోరారు. సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ ఇచ్చిన పిలుపుమేరకు ఆదివారం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి రామన్నపేట మండల కేంద్రంలో పోస్ట్ కార్డులను పోస్ట్ ద్వారా ఉద్యమ ఫోరం ఆధ్వర్యంలో సామూహికంగా పంపించారు. అనంతరం వారు మాట్లాడారుఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మధుబాబు మాజీ ఎంపీటీసీ సాల్వేర్ అశోక్ మాజీ ఉపసర్పంచ్ గంగాపురం యాదయ్య ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షులు నోముల శంకర్ జిల్లా ఉద్యమ నాయకులు బొడ్డుపల్లి లింగయ్య మాజీ ఉప సర్పంచ్ ఎండి ఇమామ్ సాబ్ న్యాయవాది ఉద్యమ నాయకులు కోనూరు శ్రీనివాస్ గౌడ్, పాండు రంగాచారి, బెడద లింగస్వామి, ఆముదం శ్రీను కందుల నరసింహ, ఆంజనేయులు చిరంజీవి తదితరులు పాల్గొన్నారు

## ఉత్సాహంగా పాఠశాల వార్షికోత్సవ వేడుకలు

*బీబీనగర్, మార్చి 2 ప్రభాతవార్త:*



బీబీనగర్ మండల పరిధిలోని జైనపల్లి గ్రామంలోని మండల పరిషత్తు ప్రాథమికోన్నత పాఠశాల వార్షికోత్సవ వేడుకలను శనివారం గ్రామంలోని ప్రధాన కూడలి వద్ద పాఠశాల ప్రధానోపాధ్యాయులు తోట నిర్మల సుధాకర్ రావు ఆధ్వర్యంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో పూర్వ విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులు గోపాల్, యాదగిరి, అల్వాల్ రెడ్డి, సత్యనారాయణ, వెంకట లనుఘ నంగా సన్మానించి, జ్ఞాపికలు అందజేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ జైనపల్లి పాఠశాలతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ప్రభుత్వ పాఠశాలలో వార్షికోత్సవ వేడుకలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. విద్యార్థులు చదువుతోపాటు అన్నిరంగాల్లో రాణించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని వారు ఆకాంక్షించారు. వార్షికోత్సవ వేడులకల సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యాకమిటీ చైర్మన్ దూడల సునీత సుధాకర్ గౌడ్, పాఠశాల ఉపాధ్యాయులు శ్రీదేవి, ఎ ంకటేశ్వర్లు, అమృతం, యోగితా, మొరిగాడి స్వరూప, గ్రామ మాజీ సర్పంచ్ తంతరపల్లి అంజయ్య గౌడ్, నాయకులు దూడల మధు గౌడ్, నక్కీర్తి గణేష్, నక్కీర్తి రమేష్, సొం శ్రీనివాస్, బెజ్జంకి అమరేందర్ రెడ్డి, నక్కీర్తి హరీష్, మైలారం మహేష్, నక్కీర్తి మహేష్, ఆరుముళ్ళ రాజు, దొడ్డి మహేష్, న ంష్, నాగ చారి, భాస్కర్బా, వెంకటేష్, నర్సింహా చారి, శివ కుమార్, కృష్ణ, హరిబాబు, కర్ణాకర్, మురళి, బ్రహ్మ చారి, గ్రామ యువజన సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బూర నర్సయ్య గౌడ్ కు సన్మానం

*మోత్కూర్ మార్చి 2 ప్రభాతవార్త*



భువనగిరి మాజీ ఎంపీ విశ్వకర్మ యోజన రాష్ట్ర కన్వీనర్ బూర నర్సయ్య గౌడ్ జన్మదిన సందర్భంగా ఆదివారం బిజెపి మోత్కూర్ మండల పార్టీ ఆధ్వర్యంలో భువనగిరి ఏకే ప్యాలెస్ శాలువా కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో మోత్కూర్ అడ్డగూడూరు మండల బిజెపి పార్టీ అధ్యక్షులు గూడ మధుసూదన్ యాదవ్ నూనె జ్యోతుల సైదులు మోత్కూర్ పట్టణ మాజీ అధ్యక్షుల పోచం సోమయ్య గుంటి సతీషు నోముల వెంకన్న గుంటి సతీష్ జిలకర దశరథ తదితరులు పాల్గొన్నారు




## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసిన మల్లగారి శ్రీనివాస్

*బీబీనగర్, మార్చ్ 2 ప్రభాతవార్త:*



తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో మార్చి 4న నూతన రాష్ట్ర అధ్యక్షుని ఎన్నికల సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ని ఆదివారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు మల్ల గారి శ్రీనివాస్ గుప్త మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ మాజీ అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ ఉన్నారు.

## పదో తరగతి ప్రీ ఫైనల్ పరీక్షలు సమయం మార్పు చేయాలి

*ఆత్మకూరు(ఎం) మార్చి 2 ప్రభాతవార్త:*




రంజాన్ పర్వదినాలను పురస్కరించుకుని ఈనెల 6 నుండి నిర్వహించే పదవ తరగతి ప్రీ ఫైనల్ పరీక్షల సమయం మార్పు చేయాలని భారతీయ జనతా యువమోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి దయ్యాల కుమారస్వామి అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పదో తరగతి ప్రీ ఫైనల్ పరీక్షలను మధ్యాహ్నం 12:15 నుండి 3.15 గంటలకు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సమంజసం కాదన్నారు. ఆ సమయంలో విద్యార్థులు, అధ్యాపకులు సహా ప్రతి ఒక్కరూ లంచ్ చేసే సమయమని, ఈ సమయంలో పరీక్షలు నిర్వహించి విద్యార్థులను ఇబ్బందులకు గురిచేయడం సరికాదన్నారు. రంజాన్ సందర్భంగా ముస్లింలకు సాయంత్రం 4 గంటల తరువాత విధుల నుండి ప్రభుత్వం మినహాయింపు ఇచ్చిందన్ని, పాఠశాలల వేళలు సైతం ఉదయం 9.15 గంటలకు ప్రారంభమై సాయంత్రం 4.15 గంటలకు ముగుస్తాయి. అయినప్పటికీ మళ్లీ రంజాన్ పేరుతో వేళాపాళా లేకుండా పరీక్షలు నిర్వహించి విద్యార్థులను ఇబ్బందులకు గురిచేయడం ఎంత వరకు సమంజసం అన్నారు. ఒక వర్గం వారిని మెప్పించేందుకు యావత్ విద్యార్థుల కడుపు మాడ్చడం న్యాయమా ప్రశ్నించారు. తబ్లిగీ జమాతే వంటి విదేశాల్లో నిషేధిత సంస్థ మన రాష్ట్రంలో సభలు నిర్వహించుకుంటే ఏకంగా ప్రభుత్వ సొమ్మును ఖర్చు చేస్తున్నారు. రంజాన్ కు డ్యూటీ మినహాయింపు, రంజాన్ కు బహుమతులు, మక్కా వెళ్లేందుకు ఉచిత వసతి, రవాణా సదుపాయాలు కల్పిస్తారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన సర్క్యులర్ ను ఉపసంహరించుకోవాలనీ విద్యార్థులకు, అధ్యాపకులకు ఇబ్బంది లేకుండా 10వ తరగతి ప్రీఫైనల్ పరీక్షా టైం టేబుల్ ను మార్చాలని అన్నారు. లేని పక్షంలో బీజేవైఎం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం మండల పార్టీ అధ్యక్షులు పైల ప్రశాంత్, జనరల్ సెక్రెటరీ లోడి మహేష్, మధు, సాయి, నరేష్, అమర్ తదితరులు పాల్గొన్నారు.

## పేద ముస్లింలకు స్వయం ఉపాధి కల్పించడమే జమాతే ఇస్లామి హింద్ లక్ష్యం

*హుజుర్ నగర్ టౌన్, మార్చి 2, ప్రభాతవార్త :*



ధనవంతుల సంపదలో పేదలకు కూడా హక్కు ఉందని ముస్లింల పవిత్ర గంధమైన దివ్య ఖుర్ ఆన్‌లో అల్లాహ్ చెప్పారని ఆయన చూపించిన మార్గంలోనే జమాతే ఇస్లామి హింద్ సంస్థ కార్యక్రమాలు నిర్వహిస్తుందని సంస్థ హుజూర్ నగర్ పట్టణ అధ్యక్షులు షేక్ మజీద్ అన్నారు. ముస్లింల పవిత్ర ఆరాధనలకు, దాతృత్వానికి ప్రతీకగా నిలిచే రంజాన్ మాసం ప్రారంభమైన సందర్భంగా ఉపవాస దీక్షలకు ఉపక్రమించిన నిరుపేద ముస్లిం కుటుంబాలకు జమాతే ఇస్లామి హింద్ సంస్థ సహకారంతో పట్టణ అధ్యక్షులు షేక్ మజీద్ ఆధ్వర్యం లో ఆదివారం స్థానిక టీజేఏ ప్రెస్ క్లబ్ లో మున్సిపల్ పరిధిలోని పలు ప్రాంతాలకు చెందిన షేక్ రజియా బేగం, షేక్ రేష్మ, ఫర్వీన్, షేక్ అమీనా, షేక్ అబ్బాస్ బీ షేక్ మస్తాన్ బీ లకు చెందిన ముస్లిం కుటుంబాలకు పవిత్ర రంజాన్ మాస కానుకగా 25 కిలోల బియ్యం, నిత్యావసర సరుకులు, కొంత నగదును అందజేశారు. హుజూర్ నగర్ పట్టణంలో నిరు పేద ముస్లిం కుటుంబాలకు జమాతే ఇస్లామి హింద్ సంస్థ ఎల్లపుడూ సహాయక సహకా రాలు అందిస్తూ ముందు కు సాగుతుందన్నారు. ఈ కార్యక్ర మంలో షేక్ నవాబ్ జాని, షేక్ సైదా, నందిగామ నాగేందర్, లబ్ధిదారులు పాల్గొన్నారు

## అంగరంగ వైభవంగా మహా పూర్ణాహుతి, పుష్పాభిషేకం, చందనా స్నానోత్సవం

**- భారీ స్థాయిలో అన్న ప్రసాద వితరణ**

*మేళ్లచెరువు మార్చి 2 ప్రభాతవార్త*



స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో కళ్యాణ బ్రహ్మోత్సవముల తిరునాళ్ల జాతర కార్యక్రమాల్లో భాగంగా ఆదివారంశివపార్వతులకు చందనాస్నానోత్సవం, శ్రీస్వయంభు శివలింగమునకు పుష్పాభిషేకం, యాగశాలలో వివిధ హోమములు, మహాపూర్ణాహుతి కార్యక్రమాలు శాస్త్రోక్తంగా అంగరంగ వైభవంగా జరిగాయి. వివిధ పారాయణములు, సహస్రనామ అర్చనలు, అభిషేకములు, మంగళ హారతులు, దైవనామ స్మరణ భజనలు, కీర్తనలు, గుడిసేవలు, విశేష అర్చనలు, పూజలు ఘనంగా జరిగాయి. అన్నప్రసాద వితరణ కార్యక్రమం భారీస్థాయిలో ముమ్మరంగా జరిగింది. ఈ కార్యక్రమాల్లో ఆలయ చైర్మన్ చాగంరెడ్డి శంభిరెడ్డి,కార్యనిర్వహణ అధికారి గుజ్జుల కొండారెడ్డి,కొంకపాక రాధాకృష్ణమూరి నర్సింహారావు,గుగులోతు పద్మ,మామిడి గణేష్,కర్నాటి సత్యనారాయణరెడ్డి,ఉనూరు వెంకటేశ్వర్లు,చినపంగు చినబాబు,చాగంరెడ్డి గోవిందరెడ్డి,సుంకరబోయిన చంద ర్‌రావు,పందిరి నాగిరెడ్డి,పసుపులేటి శంభయ్య,ఉప్పతల శంకర్,భావన వెంకటేశ్వరరావు,కమతం శ్రీనివాసరావుతోపాటు ధర్మకర్తలు,జాతర కమిటీల సభ్యులు,భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## గుర్తుతెలియని వాహనం ఢీకొని మహిళ మృతి

*అడ్డగూడూరు, ఫిబ్రవరి 02 ప్రభాత వార్త:*

గుర్తుతెలియని వాహనం ఢీకొని ఓ మహిళ మృతి చెందింది. ఎస్సై నాగరాజు తెలిపిన వివరాల ప్రకారం ఆదివారం తెల్లవారుజామున తొర్రూర్ వలిగొండ జాతీయ రహదారి కంచనపల్లి పరిధిలో గుర్తుతెలియని వాహనం ఢీకొని 45 సంవత్సరాల వయసున్న గుర్తుతెలియని మృతి చెందింది. సదరు మహిళ బిక్షటన చేస్తూ జీవిస్తుందని అనుమానించారు. మహారాష్ట్రకు చెందిన టీ షర్ట్ ధరించి ఉంది. కేసు నమోదు చేసి మృతదేహాన్ని రామన్నపేట ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

## ఘనంగా మాజీస్పీకర్ జయంతి వేడుకలు

*హుజూర్‌నగర్ రూరల్, మార్చి02,ప్రభాతవార్త:*



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీస్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతి వేడుకలను హుజూర్‌నగర్ మండలపరిషత్ కార్యాలయం లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఆఫీస్‌సూపరిండెంట్ జోగు శ్రీనివాస్‌రెడ్డి శ్రీపాద రావు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు . నివాళి లు అర్పించిన వారిలో జూనియర్ అసిస్టెంట్ శౌరిరెడ్డి, టైపిస్ట్ కె.ఎస్.నాగఅంజనేయులు, కంప్యూటర్ ఆపరేటర్లు గోపి,సాం ఋనాద్,ప్రసాద్,జోష్ ఆఫీస్‌సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నల్లబెల్లం పట్టిక పట్టివేత

*మద్దిరాల /మార్చి 02:ప్రభాతవార్త*



:మండల పరిధిలోని మామిండ్లమడవ గ్రామానికి చెందిన షేక్ ఖాదర్, షేక్ మదార్ అను వీరిద్దరు అన్నదమ్ముళ్ళు కలిసి ప్రభుత్వం చే నిషేడించబడిన నాటు సారాయి తయారు చేయుటకు ఉపయోగించే (30) క్వింటాళ్ళ నల్ల బెల్లం, పట్టికను చిత్తూరు నుండి రాజు అనే డ్రైవర్ తో రీతి40తీ5858 నెంబర్ గల బులోరా మాక్స్ వాహనం మీద మామిండ్లమడవ గ్రామానికి అక్రమంగా రవాణా చేయుచుండగా మద్దిరాల ఎక్స్ రోడ్డు వద్ద పట్టుబడి చేసి, 30 క్వింటాళ్ళ నల్ల బెల్లం, 10 కేజీల పట్టికను రీతి40తీ5858 నెంబర్ గల బులోరా మాక్స్ వాహనం సీజ్ చేసి కేసు నమోదు చేయనైనదని ఎస్ ఐ వీరన్న తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో ఎవరైన నల్లబెల్లం, ఇసుక, రేషన్ బియ్యం మొదల్గునవి అక్రమ రవాణాకు పాల్పడినట్లయితే కటిన చర్యలు తీసుకొనబడును.

## యువత స్వయం ఉపాధి అవకాశాలను మెరుగుపర్చుకోవాలి

### ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

*చౌటుప్పల్, మార్చి 2 ప్రభాతవార్త*

యువత స్వయం ఉపాధి అవకావాలను మెరుగుపర్చుకుని ఆర్థిక ప్రగతి సాధించాలని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. వలిగొండ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన మోటార్స్ సేల్స్ అండ్ సర్వీసింగ్ సెంటర్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక వనరులను సద్వినియోగం చేసుకోవడంతో పాటు నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పబ్బు రాజుగౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, మాజీ అధ్యక్షులు గుండు మల్లయ్యగౌడ్, మాజీ మున్సిపల్ అధ్యక్షులు మొగుదాల రమేష్‌గౌడ్, కాసర్ల శ్రీనివాస్‌గౌడ్, బాబా షరీఫ్, బండమీది మల్లేశం, కొరగోని లింగస్వామి, సందగళ్ల సతీష్‌గౌడ్, రాచకొండ భార్గవ్, మాదగోని శేఖర్, ఊడుగు శ్రీనివాస్‌గౌడ్, ఎండి.హన్నుబాయి, పాలమాకుల నరసింహ్, మాచర్ల సంతోష్, వీరమల్ల సత్తయ్య, చింతల సాయిలు, సిలివేరు శ్రీశైలం, సిల్వేరు నర్సింహ్, మలిగె మల్లేశం, రావుల స్వామి, దేప రాజు, నిర్వాహకులు మేడి నరేష్, గుండు రాజు, గుండు దేవేందర్ తదితరులున్నారు.



## బస్వాపురం ప్రాజెక్టు పూర్తి చేయడానికి రూ. 300 కోట్లు కేటాయించాలి

### సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు యండి. జహంగీర్ డిమాండ్

*భువనగిరి, మార్చి 2 ప్రభాతవార్త*

రాష్ట్ర ప్రభుత్వము బస్వాపురం రిజర్వాయర్ కు తక్షణమే 300 కోట్ల రూపాయలు కేటాయించి వెంటనే పూర్తి చేయాలని, ముంపునకు గురైన నిర్వాసితులకు పూర్తి స్థాయిలో నష్టపరిహారం చెల్లించాలని, ప్రాజెక్టు నుండి వడపర్తి కత్వ వరకు కాల్వను పూర్తి చేయడానికి 6 కోట్ల రూపాయలు విడుదల చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు యండి. జహంగీర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఎం ఆధ్వర్యంలో భువనగిరి మండల పరిధిలోని వడపర్తి పరిధిలోని వాగు చెరువును, చౌకులతండా దగ్గర నిర్మాణం అవుతున్న కాలువను రైతులతో కలిసి పరిశీలన చేశారు.ఈ సందర్భంగా జహంగీర్ పాల్గొని మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లాలో సాగు, త్రాగు నీటికి కీలకంగా ఉపయోగపడే బస్వాపురం రిజర్వాయర్ నిర్మాణంకు 300 కోట్ల రూపాయలు కేటాయించి విడుదల చేస్తే నిర్వాసితులుకు పూర్తిస్థాయి నష్టపరిహారం చెల్లించడానికి, ప్రాజెక్టు పూర్తి చేయడానికి అవకాశం ఉందనన్నారు. ఇప్పటికైనా స్థానిక శాసనసభ్యులు, జిల్లా మంత్రి , నీటిపారుదల శాఖమంత్రి బాధ్యత తీసుకొని వచ్చే బడ్జెట్ సమావేశాల్లో నిధులు కేటాయించి విడుదల చేయాలని సూచించారు. భువనగిరి మండల పరిధిలోని అత్యంత కీలకమైన వడపర్తి కత్వను నింపితే భువనగిరి, బీబీనగర్ చెరువులు నింపడంవల్ల వాటి ఆధారంగా పదుల సంఖ్యల గ్రామాలలోని చెరువులు నిండుతాయని వందలాది ఎకరాల భూములు సాగులోకి వస్తాయని తెలియజేశారు. ఇప్పటికే ప్రభుత్వం చౌకులతండ నుండి వడపర్తి కత్వ వరకు కాల్వ తీయడానికి ప్రతిపాదన ఉన్నదని, ఈ కాల్వ నిర్మాణానికి కేవలం 6 కోట్ల రూపాయలు కేటాయిస్తే పూర్తి కావడానికి అవకాశం ఉందన్నా రు.ఇప్పటికైనా ప్రభుత్వము ఈ 6 కోట్ల రూపాయలను కేటాయించి విడుదల చేసి కాలువను పూర్తి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రానున్న కాలంలో ప్రాజెక్టు పూర్తి కోసం, కాలువల నిర్మాణం కోసం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన ఉదృతం చేస్తామన్నా రు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ, జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నర్సింహ, మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య , మండల కార్యదర్శి వర్గ సభ్యులు ఏదునూరి మల్లేశం, మండల కమిటీ సభ్యులు పాండాల మైసయ్య, శాఖ కార్యదర్శి పాండాల ఆంజనేయులు, నాయకులు తెల్జూరి మాణిక్యం, రైతులు ఎర్ర మహేష్ , మేడబోయిన బాలయ్య , ముత్తయ్య, పెద్దగోల్ల సుదర్శన్, బాలయ్య , జిన్నా రామచంద్రం , శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## డిఫెన్స్ మహిళా కళాశాలను యాదాద్రి భువనగిరి జిల్లాలోనే కొనసాగించాలి :

*చౌటుప్పల్, మార్చి 2 ప్రభాతవార్త*





యాదాద్రి భువనగిరి జిల్లాకు మంజూరు అయిన డిఫెన్స్ సంక్షేమ మహిళా కళా శాలను అక్రమంగా మేడ్చెల్ జిల్లాకు మార్చడం సరికాదని, జిల్లాలోనే కొన సాగించాలని బిఆర్‌ఎస్‌వై రాష్ట్ర నాయకులు ఉప్పు కృష్ణ డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లా డుతూ జిల్లాకు 2017లో మంజూరు అయిన డిఫెన్స్ సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాలను బీబీనగర్‌లో నిర్వ్విానస్తున్నారని, ఘట్కేసార్ మండలం అంకుషాపురంకు తరలించడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. కనీస సౌకర్యాలు కల్పించకుండా వసతులు కావాలని అడిగితే విద్యార్థులపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడమే కాకుండా విద్యార్థినీల తల్లిదండ్రులను కూడా విద్యార్థినీలు కలుసుకోకుండా ప్రిన్సిపల్ కక్ష కట్టి పనిచేయడం సరికాదన్నారు. పక్కా జిల్లాకు తరలిస్తున్న కళాశాలను స్థానిక ఎమ్మెల్యే, ఎంపీలు స్పందించి నిలుపుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# నేతలు ఎందరో మారిన ఈ గ్రామాల తలరాతలు మారలే

మోత్కూర్ మార్చి 2 ప్రభాతవార్త

స్వాతంత్రం సిద్ధించి 78 సంవత్సరాలు వచ్చిన నేటికీ మోత్కూర్ మున్సిపాలిటీ పరిధిలోని జామ చెట్ల బాయి కొండాపురం గ్రామాలకు పల్లె వెలుగు బస్సులు చూడలేని దుస్థితి రోడ్డు సౌకర్యం లేని పరిస్థితి కనీసం తాగడానికి కూడా తాగునీరు లేక రెండు గ్రామాల ప్రజలు తల్లడిల్లుతున్నారంటే చెప్పడానికి అతిశయోక్తి కాదు మోత్కూర్ గ్రామపంచాయతీ నుంచి మొదలుపెడితే మున్సిపాలిటీ ఎన్నికల వరకు ఈ రెండు గ్రామాల ప్రజల నిర్ణయం కీలకం ఈ ప్రాంత ప్రజలు ఏ నిర్ణయం తీసుకుంటారో వారే సర్పంచ్ గా గెలిచారు మున్సిపాలిటీ చైర్మన్ అయ్యారు మున్సిపల్ చైర్మన్ దించడానికి కూడా ఈ ప్రాంత కౌన్సిలర్ కీలకమయ్యారు అలాంటి ఈ గ్రామాలకు నేటికీ కనీసం విద్యార్థులు పాఠశాలకు వెళ్లాలన్న ఆసుపత్రికి వెళ్లాలన్న ఆపద వచ్చి పట్టణానికి వెళ్లాలంటే బస్సు సౌకర్యం బీటీ రోడ్డు సౌకర్యం లేక ప్రజలు తల్లాడుతున్నారు గత ప్రభుత్వ అయినా ఈ ప్రభుత్వం అయినా గెలిచిన ప్రతి ఎమ్మెల్యే ఆరు నెలలకే రోడ్డు వేయిస్తానని ఆరు నెలలకే బస్సు సౌకర్యం కల్పిస్తామని ఆరు నెలలకి తాగునీరు అసౌకర్యం లేకుండా కల్పిస్తామని ఉత్తర్వప్రగల్బాల్ పలికారే తప్ప ఆచరణలో మాత్రం శూన్యం రెండు గ్రామాలలో కనీసం ఏడు నుంచి 800 ఓటర్లు ఉన్నారు 400 కుటుంబాల జీవన కొనసాగిస్తున్నాయి రెండు గ్రామాలకు చెందిన యువకులు సాగునీరు తాగునీరు సౌకర్యాలు లేక 1000 ఎకరాల వ్యవసాయ భూములు ఉన్న కొండాపురంలో 60 కుటుంబాలు జామ చెట్ల బాయిలో 45 కుటుంబాలు నేటికీ భాగ్యనగరంలో నివాసం ఉంటున్నారు పండుగ వచ్చినా పబ్బం వచ్చిన ఆనందానికి గ్రామానికి రావా లనుకుంటే బస్సు సౌకర్యం లేదు కనీసం రోడ్ సౌకర్యం లేదు అన్నింటిని జయించి గ్రామాలకు వస్తే జనవరి నుండి జూన్ నెల వరకు తాగడానికి నీరు లేక వ్యవసాయభాను వద్ద స్నానాలు చేసి బట్టలుతుకొని ఇంటికి రావలసిన పరిస్థితి గత ప్రభుత్వ పాలకులైన నేడు అధికారంలోకి వచ్చిన పాలకులైన గెలిచిన ఆరు నెలలకే అన్ని సౌకర్యాలు కల్పిస్తామని హామీలు ఇచ్చి హామీలన్నీ ఎండలో ఎడారి మాములే అయినాయి పేరుకు బడా నాయకులు కులాల పేరా మతాలపేరా ఆలయాల పేరా పెత్తనాలు చేయడానికి అందరూ పెద్దమనుషులే కానీ అభివృద్ధికి వచ్చేసరికి ఈ పూటకు ఆ మూట ప్రజలకు తప్పుడు మాటలు చెప్పి పబ్బం గడుపుకుంటున్నారు తప్ప ప్రజలు అడిగే ప్రశ్నలకు నేటికీ జవాబు లేదు రెండు గ్రామాల్లో యువకులు యువ కుటుంబాలు సుమారుగా 200 ఉంటారు వారి యొక్క ఆలోచన వారి యొక్క నిర్ణయాలు నిజం నిర్భయంగా ఉన్నట్టే కానీ రాజకీయ పార్టీల మధ్యన అభివృద్ధిని పొందలేక ఈ అవకాశం పార్టీలు వాడుకుంటున్నా రూ తప్ప గ్రామాల అభివృద్ధి గురించి ఆలోచించిన నాయకులు లేరు గ్రామాల్లో ఎన్నో యువకులు వాట్సాప్ గ్రూప్ ల ద్వారా వారికున్న జ్ఞానోదయను ఉపయోగించుకొని పేద కుటుంబాలకు ఆర్థిక సాయం చేయడం తలా కొన్ని రూపాయలు వేసుకొని దేవాలయాల అభివృద్ధి చేయడం తప్ప ప్రభుత్వం నుండి సంపూర్ణంగా నీటికి అభివృద్ధి అంధక రెండు గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు కనీసం రాజకీయ పార్టీల దృక్పథం వేరైనా యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ ప్రభుత్వ యంత్రాంగం ఈ రెండు గ్రామాలలో పేర్కొన్న సమస్యలను తాగునీరు బస్సు సౌకర్యం రవాణా సౌకర్యం మురికి కావాలా నిర్మాణం సిసి రోడ్ల నిర్మాణం చేసి ఈ గ్రామ ప్రజల అవసరం ఆదుకోవాలని కోటి ఆశలతో జామ చెట్ల బాయి కొండాపురం గ్రామ ప్రజలు వేయి కళ్ళతో ఎదురుచూస్తున్నారు



# పంతంగి టోల్‌గేట్ వద్ద 102 కిలోల గంజాయి పట్టివేత


## ప్రజలు, మీడియా సహకారంతో గంజాయి రహిత సమాజ స్థాపన కోసం పాటుపడాలి

### డిసిపి రాజేష్ చంద్ర

చౌటుప్పల్, మార్చి 2 ప్రభాతవార్త

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలంలోని పంతంగి టోల్‌ప్లాజా వద్ద చౌటుప్పల్ పోలీసులు అక్రమంగా తరలిస్తున్న గంజాను పోలీసులు పట్టుకుని స్వాదీనం చేసుకున్న సంఘటన శనివారం సాయంత్రం చోటు చేసుకుంది. స్థానిక పోలీస్ స్టేషన్‌లో యాదాద్రి భువనగిరి జోన్ డిసిపి రాజేష్ చంద్ర ఆదివారం మీడియాకు గంజా తరలింపు అంశంను చౌటుప్పల్ ఏసిపి పటోళ్ల మధుసూదన్‌రెడ్డితో కలిసి మీడియాకు వివరించారు. మీడియాకు వెల్లడించిన వివరాలు ఇలా ఉన్నాయి. విశాఖ ఏజెన్సీ ప్రాంతం నుంచి ప్రత్యేకంగా గుర్తించలేని తరహాలో వాహనాలను ఏర్పాటు చేసుకుని అక్రమంగా గంజాను ఆంధ్రా నుంచి తెలంగాణ మీదుగా మహారాష్ట్రకు తరలిస్తున్న ముఠాను చౌటుప్పల్ ఏసిపి పటోళ్ల మధుసూదన్‌రెడ్డి ఆదేశాల మేరకు ఇన్స్‌పెక్టర్ జి.మన్మదకుమార్ పర్యవేక్షణలో స్థానిక పోలీసులు పక్కా సమాచారం మేరకు శనివారం సాయంత్రం మాటువేసి సుమారు 102 కిలోల నిషేదిత గంజాను స్వాదీనం చేసుకన్నారు. మహారాష్ట్రకు చెందిన నిఖిల్ కైలాష్ గైర్వాక్(36) గత ఐదేళ్లుగా గంజాయి వ్యాపారం చేస్తున్నాడని, ఇతడికి గంజాయి రవాణా, వెల్లవలసిన మార్గాలు, పోలీసుల తనిఖీలను తప్పించుకని గమ్య స్థానాలకు చేరవేయడంలో మంచి పట్టు ఉందన్నారు. ఎ1 నిందితుడైన కైలాష్ గౌక్వాడ్ మొదట్లో ప్రమోద్, అతని యజమాని అయిన సచిన్‌తో కలిసి పనిచేశారన్నారు. ఇప్పుడు వారి మధ్య గొడవలు వచ్చి ప్రస్తుతం ఎ2 నిందితుడైన ఉత్తరప్రదేశ్‌కు చెందిన సేటు, కొంత కాలంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విశాఖ ఏజెన్సీ ప్రాంతం నుంచి గంజాను కొనుగోలు చేసి విక్రయించేవాడన్నారు. తాను సొంతంగా గంజాయిని వ్యాపారం చేస్తే నష్టాలు వస్తుండటంతో ఉత్తర ప్రదేశ్ రాష్ట్రానికి చెందిన సేతు అనే వ్యాపారిని కలిసి గంజాయి వ్యాపారం గురించి వివరించాడు. అదే మాదిరిగా అనకాపల్లి జిల్లా కన్నూరిపాలెం గ్రామానికి వెళ్లి అక్కడి ఎ3 నిందితుడైన నర్సిపట్నంకు చెందిన వీరబాబు అనే వ్యక్తిని కలిసి 102 కిలోల గంజాయి కొనుగోలు చేసి మారుతీ కారు డిక్కీలో పెట్టుకుని విజయవాడ, సూర్యాపేట, నార్కట్‌పల్లి, చౌటుప్పల్, హైద్రాబాద్ మీదుగా మమారాష్ట్రకు తరలించేందుకు పథకం పన్నారు. రాష్ట్రాల సరిహద్దు ప్రాంతలా వద్ద తనిఖీల్లో పట్టుబడకుండా కారు నెంబర్ ప్లేట్లను మార్చుతూ అక్రమ రవాణా చేస్తున్నారన్నారు. నర్సీపట్నంలోని వీరబాబు వద్దకు వెళ్లినప్పుడు కారుకు ఏపీ రిజిస్ట్రేషన్‌తో ఉన్న నెంబర్ ప్లేట్‌ను అమర్చుకుని గంజాను కొనుగోలు చేసి అక్కడి నుంచి హైద్రాబాద్ మీదుగా కర్ణాటకకు వెళ్లేలోపు మార్గమధ్యలో కర్ణాటక రాష్ట్రానికి చెందిన నెంబర్ ప్లేట్‌ను మార్చారు. ఆ తర్వాత మహారాష్ట్ర సరిహద్దులోకి వెళ్లే సరికి మహారాష్ట్ర నెంబర్ ప్లేట్‌ను భిగించుకుంటూ పోలీసులకు చిక్కకుండా గంజాయి వ్యాపారం చేయడం అలవాటుగా మారిందన్నారు. పక్కా సమాచారంతో పంతంగి టోల్‌గేట్ వద్ద వాహనాన్ని ప్రత్యేకంగా తయారు చేసుకున్న వాహనాన్ని ప్రత్యేకంగా గుర్తించి ఏసిపి పటోళ్ల మధుసూదన్‌రెడ్డి ఆధ్వర్యంలో పంతంగి టోల్‌గేట్ వద్ద పోలీసులు మాటువేసి సుమారు 102 కిలోల 51 ప్యాకెట్లతో వెళ్తున్న కారును అదుపులోకి తీసుకున్నామన్నారు. వారి వద్ద నుంచి రెండు సెల్‌ఫోన్లు, రూ.2 వేల నగదు, వివిద ప్రాంతాలకు చెందిన ఐదు నకిలీ నెంబర్ ప్లేట్లను స్వాదీనం చేసుకున్నారు. పట్టుబడిన గంజాను సీజ్ చేసి నిందితుడిని రిమాండ్‌కు తరలించినట్లు ఆయన వెల్లడించారు. కాగా పక్కా సమాచారం మేరకు టోల్‌గేట్ వద్దం మాటువేసి గంజాను పట్టుకున్న చౌటుప్పల్ ఇన్స్‌పెక్టర్ మన్మదకుమార్, ఎస్ఐలు కనకటి యాదగిరి, కృష్ణమాల్, పోచంపల్లి ఎస్ఐ ఎల్.భాస్కర్‌రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ సత్యనారాయ, యాదవరెడ్డి, పోలీసు సిబ్బంది భరద్వాజ్, సందీప్, పాపయ్యలను డిసిపి అభినందించి ప్రోత్సాహక బహుమతులుగా పారితోషికాన్ని అందజేశారు. ప్రజలు, మీడియా సహకారంతో గంజాయి రహిత సమాజ స్థాపన కోసం పోలీసులకు సహకరించాలని ఆయన సూచించారు.





# మస్లీం సోదరులందరూ సామాజిక బాటలో పయనించాలి

## - ప్రత్యేక ప్రార్ధనలో పాల్గొన్న ఎమ్మెల్యే బిఎల్‌అర్

మిర్యాలగూడ, మార్చి 2 ప్రభాతవార్త



పవిత్ర రంజాన్ మాస ఉపవాస దీక్షలో భాగంగా స్థానిక సీతారాంపురం చిన్న మసీద్‌లో అదివారం ప్రాతఃకాల ప్రార్ధనలోమిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్‌అర్) పాల్గొని ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పవిత్ర ఖురాన్ గ్రంథం అవతరించిన ఈ పవిత్ర రంజాన్ మాసంలో ప్రతి రోజు అల్లానుస్మరించుకుంటూ కఠినమైనఉపవాస దీక్షలను చేస్తూ తమ పాప పరిహార్థం, సర్వ మానవళి సౌభ్రాదృతం కొరకు చేస్తున్న ఉపవాస దీక్షలు విజయవంతంగా పూర్తి చేసుకోవాలని అకాంక్షించారు. అల్లా చూపిన మార్గంలో ముస్లీం సోదరులందరూ సామాజిక బాటలో పయనించాలన్నారు. అనంతరంవారికి అభినందలు తెలిపి నియోజకవర్గ అభివృద్దిలో భాగస్వాములు కావాలని కోరారు.

# ఎల్ ఆర్ ఎస్ ను సద్వినియోగం చేసుకోవాలి

.. ఆలేరు మార్చ్ 3 ప్రభాతవార్త ఆలేరు



నగర పురపాలక ప్రజలు ఎల్ ఆర్ ఎస్ సద్వినియోగం చేసుకొని 25 రాయితీ పొందాలని ఆలేరు మున్సిపల్ కమిషనర్ బి. శ్రీనివాస్ కోరారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ. , 2020 సంవత్సరములో వెయ్యి రూపాయిలు చెల్లించి ఎల్.ఆర్.ఎస్. కొరకు రిజిష్టర్ చేసుకున్న ప్లాట్లు యజమానులకు అనుమతిలేని లే అవుట్లలోని ఖాళీ ప్లాట్లను రెగ్యులరైజ్ చేసుకోవాలని, తెలంగాణ ప్రభుత్వం 2025 సం. మార్చి 31 వరకు కల్పించింది అని,. అనుమతి లేని లే ఆవుట్లలో 10 ప్లాట్లు రిజిస్ట్రేషన్ అయి, మిగతా కానీ, వాటిని కూడా సబ్ రిజిష్టర్ కార్యాలయము నందు రిజిస్ట్రేషన్ తో పాటు ఎల్.ఆర్.ఎస్. రుసుము కూడా చెల్లించి రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు అని, తెలిపారు.

# మాదాపూర్ లో గ్రామస్తుల ధర్నా

తుర్కపల్లి,మార్చి 2 ప్రభాతవార్త




తుర్కపల్లి మండలం మాదాపూర్ గ్రామంలో ఆదివారం గ్రామస్తులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నను కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తూ అఖిలపక్ష నాయకుల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తీన్మార్ మల్లన్న సస్పెన్షన్ వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు కోడూరి కొమరయ్య ,గంధం నాగరాజు, లింగంపల్లి విజయ్, సంకూరు బాలరాజు, పని గట్ల లక్ష్మణ్, పనిగట్ల సుభాష్, చిలుకూరి రమేష్ ,చింతపండు చంద్రమోళి, కోడూరి ఆంజనేయులు, సర్వర్ పాషా, భూసాని వెంకటేష్ పాల్గొన్నారు